మద్రాసు రేసులు
1945-46
డిశంబరు వీటింగు
1945 డిశెంబరు 1
శనివారము

ఆంధ్రపత్రిక.

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. TUESDAY. 27th November, 1945. No. 198. వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

వెన్న, నెయ్యి ధరలు
మా ప్రేమయిన వెన్న, వెన్నకాచిన నెయ్యి ఉపయోగింపుడు.
వెన్న వీశె ఒకటికి రు. 3—0—0
వెన్నకాచిన నెయ్యి వీశె 1 కి రు 4-4-0
MOHAN TRADING CO.
(మోహన్ ట్రేడింగ్ కంపెనీ)
10, Audiappa Naick St.
G. T. Madras.
Prop: M. VENKATAKRISHNAYYA.

లేబర్ ప్రభుత్వపు భారత విధానం

ఆపార్టీ తీర్మానాలకే పొసగకుండా ఉన్నది

పాకిస్తాన్ బ్రిటీషుసృష్టి

మౌలానా మదాని ఉపన్యాసము

అలహాబాదు, నవంబరు 25: "పాకిస్తాన్ బ్రిటిషువారిసృష్టి. అసలు ఈనూచిన అలహాబాదు హైకోర్టుజడ్జి జస్టిస్ అనే ఆయన చేసినాడు. ఆ జడ్జి 1931 వ సంవత్సరము ఆగస్టుమాసము 21 వ తేదిన లండన్‌లో ప్రకటించే "సండే టెలిగ్రాఫ్" అనే పత్రికకు ఈ విషయము ఒకఉత్తరము వ్రాసినాడు.

ఆ ఉత్తరములో జస్టిస్ జస్టిస్ భారతదేశముమీద బ్రిటిషువారికి పట్టుతప్పిపోతున్నదనిన్నీ అందువల్ల ఇండియన్ సివిల్ సర్వీసులో బ్రిటిషువారు క్షీణించిపోతున్నారనిన్నీ, భారతదేశములో ముసల్మానులనూ హిందువులనూ చీలదీయడము కన్నా బ్రిటిషువారికి మార్గాంతరము లేదనిన్నీ ఏమంటే ఉత్తరభారతం బొంబాయి కలకత్తా రేవు పట్టణాలలో బ్రిటిషువారు వర్తకము సాగించడానికి వీలు ఉండదు కాబట్టి ముసల్మానులను చీలదీస్తేయే కరాచీరేవుపట్టణముతో బ్రిటిషువారు వర్తకము సాగించడానికి వీలు ఉండవచ్చునన్నీ తెలియజెప్పినాడు ఇందుకోసము ముసల్మానులకు ప్రత్యేకము పాకిస్తాన్ ఉండవలెననే సూచనలు బ్రిటిష్‌వారిదగ్గర నుంచి బయలుదేరినవి" అని ఆల్ ఇండియా జమయత్ ఉల్ ఉలేమా సంఘాధ్యక్షుడు మౌలానా హుస్సేన్ అహమ్మద్ మదాని అనే ఆయన బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పినాడు.

మౌలానా యింకా యీ విధముగా కూడా చెప్పినాడు.

"పాకిస్తాన్‌ను బ్రిటిష్ కాంగ్రెస్ వేటిప్ పార్టీవారు ఇండియాను తమ స్వాధీనములో ఉంచుకోడానికి చేసిన వ్యూహము"

బ్రిటీషు రాజ్యాన్ని ఈ దేశముకుంచి పోకోలడానికి ఒక్క కాంగ్రెసుసంస్థ మాత్రమే పూనుకొన్నది. అందువల్ల వారితో మన సహకారము చేయడము మన విధ్యుక్త ధర్మము. వారితో సహకారము చేసి బ్రిటీషు గవర్నమెంటును పోకోలి భారతదేశ స్వాతంత్ర్య స్థాపనము మనము చేయవలసిఉంది

స్వాతంత్ర్యమువస్తే హిందువులు ముసల్మానులను మింగివేస్తారనుకోడము బుద్ధిమాంద్యము. హిందూదేశముమీదికి ముసల్మానులు వచ్చినప్పుడు ముసల్మానులు బహుళకొద్దిమంది. అప్పుడే ముసల్మానులు హిందువులను జయించి పాలించినారు. అప్పటికన్నా యిప్పుడు ముసల్మానులు చాలా యెక్కువగా ఉన్నారు. ఈసందర్భములో ముసల్మానులను హిందువులు మింగివేస్తారనుకోడము కేవలము బుద్ధిమాంద్యము."

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ ఖండన

లండన్, నవంబరు 25: గ్రేట్ బ్రిటన్‌లో 50 వేలమంది కమ్యూనిస్టుపార్టీ సభ్యుల తరఫున 800 మంది ప్రతినిధులు బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ వార్షిక మహాసభగా సమావేశమైనపుడు ఇండియా, చైనా, హాలండు దేశాలలోని కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులు సభకు వచ్చారు. భారతదేశంనుంచి వచ్చిన మిరజ్కర్‌గారు లేచినప్పుడు సభవారు 4 నిమిషాలసేపు హర్షధ్వానం చేశారు. భారతదేశం స్వతంత్రం కాదలచుకున్నది, యెంతటి శక్తిమంతులూ ఆపలేరని మిరజ్కర్ తెలిపాడు. నిర్బంధనానికిగాని ఆటంబాంబులకుగాని మేము జడిసేదిలేదు. విశ్వమత్యము, సంఘీభావము అనే పెద్దబాంబు మాకున్నది. మేం స్వతంత్రులం కాదలచుకున్నాము, అవుతాము అని మిరజ్కర్ ఉద్ఘాటించాడు.

ఇండోనీషియాలో శాత్రవం ఆగిపోవాలని కోరుతూ మహాసభవారు ఒక తీర్మానం చేశారు. జపాన్ పాసిజమును, ఇంపీరియలియజమును నశింపజేసి చీనాలోను, ఆస్ట్రేలియా విముక్త దేశాలలోను ప్రజారాజ్యములకు అడుకుంటూ దూరప్రాచ్య వ్యవహారాన్ని ప్రజాతంత్ర బద్ధంగా పరిష్కరించాలని తీర్మానంలో కోరారు. ఆ జాతులకు తిరిగి సామ్రాజ్య పాలితపద్ధతి నంటగట్టడానికై బ్రిటిషు పన్నాగాలను ఉపయోగించరాదనిన్నీ కోరారు.

ఇంతకు ముందు భారతదేశ విషయమై సమగ్ర తీర్మానం ఒకటి ఏకగ్రీవంగా సభవారు ఆమోదించారు. పార్టీశాఖలు పంపిన తీర్మానాలన్నీ ఒకటిగా చేసి యీ సమగ్ర తీర్మానం రచించారు. (ఈ తీర్మానపాఠము 2వ పేజీ ఆంధ్రపత్రికలో పడింది.) క్రిప్స్ ప్రస్తావనలే పట్టుకుని భారత విషయము పరిష్కరించదలచుకున్న లేబర్ ప్రభుత్వ ధోరణి యేమేటూ లేబర్ పార్టీ మహాసభలలో చేస్తూ వచ్చిన తీర్మానాలతో పొసగకుండా ఉందని యీ సమగ్ర తీర్మానం ప్రస్తావించిన ప్రతినిధి ఉపన్యసించాడు. అంటే అంతే నన్నే హర్షధ్వానంతో సభవారీ తీర్మానాన్ని యేకగ్రీవంగా ఆమోదించారు. లేబర్ ప్రభుత్వపు ప్రస్తుత పద్ధతిని విమర్శిస్తూ, సిసలైన రాజ్యాంగ పరిషత్తు నేర్పరచటానికి సక్రమ మార్గాన్ని, ఇంతలో తాత్కాలికమైన యేర్పాటులనూ సూచించి స్వతంత్ర భారతం ఆవశ్యకమని తీర్మానంలో ప్రస్తావించారు. ఈ విషయమై సభవారికి గప్పతాత్పర్యభావం కలిగి యిందును గూర్చి మాట్లాడదలచుకున్న వారంతా ఒక్కగా కలిసి, తీర్మానాన్ని ఏకగ్రీవంగా, హర్షధ్వానం చేశారు.

సుభాస్‌బోసు సైనికమంత్రి

పాట్నా, నవంబరు 25: కెప్టెన్ మహబూబ్ అహమ్మద్ అనే అతడు సుభాస చంద్రబోసు మిలిటరి మంత్రి. ఇప్పుడు ఢిల్లీ లాల్‌ఖిల్లాలో ఉన్న ఆ. హిం. ఫౌజు ఆఫీసర్లలో ఒకడు. ఈతడు బిహారువాడు. క్షత్రియశేషుడు ఖాన్ బహదూర్ డాక్టరు వాలి అహమ్మద్ జ్యేష్ఠపుత్రుడు. క్షత్రియశేషుడు సర్ ఆలీ ఇమామ్ మేనల్లుడు. ఈతడు పన్నెండో ఏటనే డెహరాడూన్ మిలిటరి కళాశాలలో విద్యాభ్యాసానికి వెళ్లినాడు. 1940 సంవత్సరములో శిక్షణము అంతా పూర్తిచేసుకొనివచ్చినాడు. కింగ్స్ కమీషన్‌లో బ్రిటీషు దండులో ఉద్యోగస్తుడయి మలయాదేశము వెళ్లిపోయినాడు. 1942 సంవత్సరములో కనబడకుండా పోయినాడని గవర్నమెంటువారు తెలియజేసినారు.

1945 మేమాసములో రంగూన్‌లో ఈతణ్ణి బ్రిటీషువారు అరెస్టుచేసినారు.

డార్డినెల్సు సమస్య

బ్రిటన్ ఎమెరికాల ఏకాభిప్రాయము

ఇస్తాంబుల్, నవంబరు 25: డార్డినెల్సు బాస్ఫరస్ సమస్య విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారి అభిప్రాయమును తెలియబరచెడి ఒక యాదాస్తును. టర్కీలో బ్రిటిషురాయబారిగా ఉన్న సర్ మారిస్ పీటర్సన్, టర్కీప్రభుత్వమున కందజేసినాడని అంకారానుంచి నేడొక విశ్వసనీయమైన వార్తవచ్చినది.

బ్రిటిషుప్రభుత్వమువారును ఎమెరికావారును ఈ సమస్య విషయమై ఏకాభిప్రాయము కలిగియున్నారని ఆ వార్తవల్ల తెలియుచున్నది.

అన్ని దేశములయొక్క వ్యాపారనౌకలకును, టర్కీ, రష్యా, బల్గేరియా, రుమేనియాల యుద్ధనౌకలకును ఈ జలసంధులలో ప్రవేశమివ్వవలెనని అమెరికా ప్రతిపాదించినట్లుగా అమెరికా కార్యదర్శి జేమ్స్. ఎఫ్. బైరన్స్ నవంబరు 7 వ వెల్లడించాడు. బ్లాకీసీ రాజ్యాల యుద్ధనౌకలకు మాత్రమే ఈ జలసంధులలో ప్రవేశమివ్వవలసినదనీ, బ్లాకీసీ రాజ్యాలు ఒప్పుదలమీదగాని ఐక్యజాతుల సంస్థయొక్క ఉత్తరువుమీదగాని ఇతరరాజ్యాలయుద్ధనౌకలనుకూడా ఒక నియమిత పరిమితిలో ఈ జలసంధులద్వారా వెళ్లనివ్వవలసినదనిన్నీ అమెరికా ప్రతిపాదించెను.

'మనస్థితి బలంగానేఉన్నది'

ఇండోనీసియా ప్రధాని ప్రకటన

"మనకు ఇష్టంలేని పనిని మనచేత చేయించడం ఎవరితరం కాదు"

జావా జాతీయ సంఘ సమావేశం

బటేవియా, నవంబర్ 25: ఇండోనేసియా జాతీయసంఘసమావేశం ఇవ్వాళ ఇక్కడ ప్రారంభమైంది. దేశం వివిధప్రాంతాల నుండి 150 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరైనారు.

ఇండోనీసియాలో బ్రిటిష్‌సేనలు ఉండరాదని ఆక్షేపణ తెలుపుతూనూ, వాటిస్థానే ఆస్ట్రేలియా, అమెరికాదేశాల సైనికులతో కూడిన సంయుక్తబలగాన్ని ఉంచాలని సూచిస్తూనూ ఒక తీర్మానం ఈ సమావేశంలో ప్రతిపాదించబడింది.

ఈ సమావేశం ప్రారంభమైన సమయంలోనే ఇండోనీసియన్ల అధీనంలోని రెండు పెద్ద రేడియో స్టేషన్లను రాయల్‌విమానాలు ధ్వంసంచేయడం, 8 అంగుళాల తుపాకిగల ఒక ఫ్రాయిజర్ రాయల్‌నౌకాదళంలో సెమరాంగ్ హార్బర్ చేరడం జరిగాయి.

కీ. శే. వేమూరి దుర్గా నాగేశ్వరరావు

ప్రముఖ కాంగ్రెస్‌వాది

బందరు, నవంబరు 25: రావు బహదూరు వేమూరి దుర్గా నాగేశ్వరరావుగారు యిప్పటి తమ స్వగృహమున మరణించిరని తెలుపుటకెంతియు చింతిల్లుచున్నాము. వీరివయస్సు 56. సుప్రసిద్ధుడగు కాంగ్రెసువాది. 1932 సం॥ ములో వెరసాలకు వెళ్లిరి. అనేక కో-ఆపరేటివ్ బ్యాంకులతోను, ఆంధ్రా ఇన్‌స్యూరెన్సు కంపెనితోను, అనేక యితర ప్రజాహిత సంస్థలతోను వీరికి సంబంధము వుండేను. ముగ్గురు కుమారులు, ఇరువురు కుమార్తెలు. చాలామంది బంధుమిత్రులు వీరి మరణమునకు దురపిల్లుచున్నారు. (స్వ. వి.)

బ్రిటిష్ రాజకీయాలు

కన్సర్వేటివ్ పార్టీగతి : చర్చిల్‌సంగతి

లేబర్ ప్రభుత్వపు సుస్థాయి

లండన్, నవంబరు 24 పార్లమెంటులో లేబరు ప్రభుత్వానికి ప్రతిపక్షంగా ఉంటున్న కన్సర్వేటివ్‌పార్టీ కష్టంలో ఉన్నది. ప్రభుత్వపక్షం ఆప్రతిహతంగా ఉంటున్నది. కన్సర్వేటివ్ పార్టీ నీరసత్వానికి అందిలి శత్రువులే రాష్ట్రపడుతున్నారు. 1914-18 యుద్ధకాలమందు బ్రిటిషు మంత్రివర్గంలో లిబరల్‌పార్టీ ప్రాబల్యముండే అనంతరం 1922 ఎన్నికలలో ఓడిపోయి మళ్లీ ఆపార్టీగాని, పార్టీనాయకుడు లాయిడ్ జార్జిగాని కోలుకోనివిధంగాయి ప్పుడు కన్సర్వేటివ్‌పార్టీ గతి కూడా ఉండిపోతుందా అని కొందరు భయపడుతున్నారు. ఈ సందర్భంలో పార్టీనాయకుడు చర్చిల్‌సంగతి యేమిటనిప్రశ్న కలుగుతున్నది. గతవారం ప్రభుత్వస్వాస్థ్యపు చర్చసమయంలో చర్చిల్ గాని ఈడెన్ గాని ఉండిఉంటే అంత నీరసంగా ఉండేదికాదని భావిస్తున్నారు. చర్చిల్ వయస్సున్నకి 70 అయినా, పార్టీలో కల్లా ఉద్దండుడైన వ్యక్తి అతడొక్కడే. అరడు యుద్ధచరిత్రవ్రాసి లోకానికి, జగత్కీర్తి కూ ఉపకారం చేయవలసి ఉండగా పార్టీ నాయకత్వం ఆటంకమౌతుందని తలుస్తున్నారు. సామ్రాజ్య దేశాలు, అమెరికా తదితర దేశాలు రమ్మని పిలుపులున్నవి. వీటన్నిటిని బట్టి చర్చిలు ముఖ్యావసరాల్లో తప్ప మిగతా సమయంలో పెత్తనం ఈడెన్‌కు కట్టిబెట్టరచ్చును. చర్చిల్ ఇష్టపడితే డ్యూక్ హోదా లభించి లార్డ్స్‌సభకు పోవచ్చును. వచ్చేవారం కన్సర్వేటివ్ పార్టీకి యేమంత సావకాశంలేదుగాని ఆ తర్వాతే వారంలో ప్రభుత్వస్వామ్యపు-బిల్లుమీద ఖండన తీర్మానం ప్రస్తావించినపుడు కొంత పసురుబాటు అవుతుంది. అయితే కన్సర్వేటివ్ పక్షంవారు ఆ ఒక్క విషయమే ప్రస్తావించాలిగాని మిగిలిన వైశ్యోద్యాసన, గృహవసతి యిత్యాది విషయాలను ఖండన తీర్మానంలో చేర్చరాదు. లేబర్ ప్రభుత్వం యిందుకు ఒప్పుకొని అందుకు తగూరే నంటున్నది.

'వీత్‌మిన్ నాయకులు యుద్ధనేరస్తులు కారు'

లండన్, నవంబర్ 25: అన్నామ్ జాతీయపక్షమైన 'వీత్‌మిన్' నాయకులు యుద్ధ నేరస్తులుగా పరిగణింపబడరని ఫ్రెంచ్ ఇండోచైనా హై కమిషనర్ అయిన ఎడ్మిరల్ తీర్మానించినట్లుగా, ఫ్రెంచి రేడియో నేటిరాత్రి వెల్లడించినది. తనను కలుసుకోవలసినదని వీత్‌మిన్ నాయకులకు తాను వ్యక్తిగతంగా ఆహ్వానం పంపానని కూడా డాక్టర్ హో చెప్పినట్లు ప్రకటించాడు.

కలకత్తా పోలీసు కాల్పులు

దేశమంతటా అసమ్మతి సభలు

వార్ధా గంధి, నవంబరు 24 వాణిజ్య కళాశాల విద్యార్థులు, మహిళాశ్రమ బాలికలు, స్థానిక ఉన్నతపాఠశాలల విద్యార్థులు చాలమంది మౌనముగా, నిరోధపడ్డనములు లేకుండా పట్టణమునందలి ప్రధాన వీధులనుండి ఊరేగింపుచేసిరి. అనంతరము శ్రీరామకృష్ణ బజాజ్ గారి అధ్యక్షతను విద్యార్థుల సభజరిగెను. విద్యార్థులు ఒక్కనినలె కాంగ్రెసుపతాకమున నిలిచిపోరాడవలెననిన్నీ, విద్యార్థులు సర్వకాల సర్వావస్థలయందు దౌర్జన్య విరహితముగా ప్రవర్తింపవలెననిన్నీ ఆచార్య ధర్మాధికారిగారు ఉద్బోధించిరి. కలకత్తా పోలీసు కాల్పులకు అసమ్మతిదెలుపు తీర్మానము, అ. భా. విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుని అరెస్టుకు అసమ్మతి దెలుపు తీర్మానము సభలో గావింపబడెను. (యు. ప్రె.)

నాగపూరు

నాగపూరు, నవంబరు 24: కలకత్తా కాల్పులకు అసమ్మతి దెలుపుటకుగాను నాగపూరు విద్యార్థులు రెండురోజులు సమ్మె ప్రకటించిరి. 2 వేల విద్యార్థులు ఊరేగింపు జరిపి అనంతరము బహిరంగ సభలో కలకత్తా కాల్పులను నిరసించు తీర్మానము గావించిరి.

నేడు మధ్యాహ్నము జరుగవలసి యుండిన 25 వ నాగపూరు విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవసభ హఠాత్తుగా వాయిదావేయబడినది. పట్టప్రదానసభను వాయిదా వేయుటకిదియే మొదటిసారి. (యు. ప్రె.)

లాహోరు

లాహోరు, నవంబరు 24: నేడులాహోరు విద్యార్థులు సభగావించి కలకత్తా పోలీసుకాల్పులకు అసమ్మతిదెల్పు తీర్మానమును, దేశమునందలి వివిధప్రదేశములలో విద్యార్థులను అరెస్టుచేయుచున్నందుకు అసమ్మతి దెలుపు తీర్మానమును ఆమోదించిరి. విద్యార్థుల న్యాయసమ్మతమగు కోర్కెల నడచుటకు అధికారులు వివేక విరహితముగా, అనవసరముగా బలప్రయోగము గావించుటను తీర్మానము నిరసించెను.

పూనా

పూనా, నవంబరు 24: పూనావిద్యార్థి సమితి యాజమాన్యమున నే డిచ్చటవిద్యార్థుల మహాసభ జరిగెను. కలకత్తాపోలీసు కాల్పులను తీవ్రముగా నిరసించునట్టియు, కలకత్తా సంఘటన విషయమై నిష్పాక్షిక విచారణ జరపవలెనని కోరునట్టి తీర్మానము సభలో నామోదింపబడెను. మహారాష్ట్రకమ్యూనిస్టుపార్టీవారు బెంగాల్ గవర్నరుకు తంతివార్తనంపుచు ఆయుధ విరహితముగా ప్రదర్శనలు గావించువారిపై తుపాకులు కాల్చినందులకు అసమ్మతి తెల్పిరి. అనధికార విచారణసంఘముచే విచారణ జరిపించవలెనని కోరిరి.

కటకము

కటక్, నవంబరు 25: కలకత్తాపోలీసు కాల్పులకు, లాఠీచార్జీలకు అసమ్మతిదెల్పుటకు గాను, 15 వేలమంది ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు నిన్న సాయంకాలము గౌరీశంకర పార్కులో సమావేశమైరి. పోలీసు కాల్పులలో మరణించినవీరులకు జోహారు లాసంగునట్టి, ఆ యుద్ధ విరహితులుగా ప్రదర్శనలు గావించిన విద్యార్థులపై విన

(2 వ పేజీ చూడుడు)

జాతీయసంఘ సమావేశం

ప్రతినిధులకు ఇండోనీసియా రిపబ్లిక్ ప్రభుత్వాధ్యక్షుడు డా॥ అబ్దుల్ సోకర్నో జాతీయాభివందనంచేసి, స్వాగతమిచ్చాడు. (కుడిచేతిని, వేళ్లు ఎంగా ఉంచి పైకెత్తడం వారి జాతీయాభివందనం.)

ప్రతినిధులందరూ చేతులు పైకెత్తి, అధ్యక్షుని అభివందనాన్ని అందుకున్నారు. అనంతరం సమావేశం సమారంభమైంది.

ఇండోనీసియా రిపబ్లిక్ ఉద్యమం ప్రారంభమైన తర్వాత ఇంత ప్రధానమైన సమావేశం ఎన్నడూ జరగలేదని భావిస్తున్నారు.

సమావేశానికి అరవై 244 గురు ప్రతినిధులు రావలసివుంది. బటేవియాలో 174 మందిలో 100 మంది, ఇతర ప్రాంతాలలోని 70 మందిలో 50 మంది మాత్రమే రాగలిగారు.

అధ్యక్షుడు సోకర్నో, ఉపాధ్యక్షుడు హట్టా వేదికపై కూర్చున్నారు. జాతీయ

2 వ పేజీ చూడుడు

'ఇరాన్ రాజ్యంలో అంతర్భాగంగా రాష్ట్రీయ సంపూర్ణ స్వాతంత్ర్యము'

అజెర్‌బైజాన్ రాష్ట్ర నేషనల్ కాంగ్రెస్‌వారి లక్ష్యప్రకటన

తెహరాన్, నవంబరు 25: ఇరాన్ రాజ్యంలో భాగంగానే అజెర్ బైజాన్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం కావాలన్న దేతమకోరిక అని స్పష్టంచేస్తూ, అజెర్ బైజాన్ రాష్ట్ర నేషనల్ కాంగ్రెసువారు ఇవ్వాళ ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనను వారు బ్రిటన్, అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స ప్రభుత్వాలకున్నూ, ఇరాన్ కేంద్ర ప్రభుత్వానికిన్నీ పంపుతారు.

అజెర్ బైజాన్ రాష్ట్ర నేషనల్ కాంగ్రెసువారు తమ కోరికను ఈ విధంగా సమర్థింపకుంటున్నారు: అజెర్ బైజాన్ రాష్ట్రీయులమైన మేము ఒక ప్రత్యేక జాతివారము. మాకు స్వంతభాష ఉన్నది. ఆచారవ్యవహారాలున్నాయి.

కనుక, ఇరాన్ స్వాతంత్ర్యత, సమగ్రతలకు భంగం లేకుండానూ, అట్లాంటిక్ ప్రణాళికకు అనుగుణంగానూ స్వతంత్రులమై మా భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు మాకున్నది.

న్యాయమైన ఈ హక్కును స్థాపించుకోవాలని కోరడంలో ఇరాన్‌ను విభజించాలనిగానీ, ఇరాన్ ప్రస్తుత సరిహద్దులను మార్చాలనిగానీ మా ఆభీష్టం కాదు.

ఇరాన్‌లో జాతీయప్రభుత్వం రూపేణా ప్రజాస్వామిక ప్రభుత్వం ఏర్పడాలని మా వాంఛితం.

నేషనల్ అసెంబ్లీకి ప్రతినిధులను పంపకుండ్వారానూ, సక్రమమైన ఖర్చులు భరించడం ద్వారానూ అజెర్ బైజాన్ రాష్ట్రం ఇరాన్ కేంద్రప్రభుత్వ సామాన్య పరిపాలనలో పాల్గొంటుంది.

ప్రాంతీయ సమగ్రతా, రాజ్యాధికారం నిలుపుకొనే హక్కుమాత్రం మాకు ఉండాలి.

కాంగ్రెసు నిర్మాణం

అజెర్ బైజాన్ నేషనల్ కాంగ్రెసు ఈ నవంబరు 20-వ తేదీన టాబ్రిజ్‌లో ఏర్పడింది. రాష్ట్రం వివిధ భాగాలనుండిన 700 మంది ప్రతినిధులు కాంగ్రెసుగా ఏర్పడినారు. రాష్ట్రీయ వ్యవహారాలను నిర్వహించేందుకు వీరు 39 మంది సభ్యులతో ఒకసంఘాన్ని ఎన్నుకున్నారు.

BE YOUNG IN 7 DAYS

ఏడురోజులలో ఆశ్చర్యకరంగా నవయౌవనం ప్రాప్తిస్తుంది. అయితే యీ ఏడు రోజులలోను అతిజాగ్రతగా నిగ్రహంతో వుండకపోతే, మందులోని మహిమ వ్యర్థం అౌతుంది. మొదటిరోజునే మీకు అద్భుతఫలితం కనిపిస్తుంది. మీరు దాన్ని భద్రపరుచుకుంటే, కొన్ని సంవత్సరాలవరకు యౌవనోత్సాహాలలో ఏలోపమూ కలగదు. ఇది రెండు మందులు. వీటికి "రెజువైన్" అని పేరు. మందు మొదటి మోతాదే అద్భుతంగా పనిచేసి, సంపూర్ణమైన మార్పులు కలుగుతున్నదా అనిపిస్తుంది.

మొదటిరోజుమందే, యీ ఔషధగుణం ఆశ్చర్యకరంగా పొందుతారు. ఎర్రని, స్వచ్ఛమైన రక్తం శరీరమంతటా ప్రవహించి, నూతనోత్సాహం, బలం కలుగుతవి. ఈ ఔషధం ఆరోగ్యవంతులుసేవిస్తే, చిరకాలం తమయౌవనం నిలుపుకోగలుగుతారు

పూర్తికోర్సుకు మందు వెల రు. 5. పోస్టేజి 11 అణాలు అదనం.

ఈమందు ఆత్మనిగ్రహం సంపూర్ణంగా పాటిస్తామని వాగ్దానం చేసినవారికే పంపబడుతుంది. వివరములకు,

AKSIRI DAWAKHANA, (A. M)
Kalan Mahal P. B. 41, DELHI.

అ. హిం. ఫౌజు సిపాయి

పారిపోయినవాడి అరెస్టు

అమృతసరు, నవంబరు 25: అమృతసరుజిల్లా దేవబాం అనే గ్రామములో అ. హిం. ఫౌజు బాపతు సిపాయి సర్దార్ మచ్‌సింగును దేశరక్షణ శాసనముకింద అరెస్టుచేసినారు. ఈయన యుద్ధనౌదీలలో నుంచి పారిపోయివచ్చినట్లుగా తెలుస్తూ ఉంది. కిందటివారము అమృతసరులో ఒక సభలో ఇతడు ఉపన్యసించినాడు.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly
ఒరిజినల్
శాంతా వజ్రములు
మిక్కిలి ప్రకాశమైనవి
రిజిస్టర్డ్ రిజిస్టర్డ్
నం. 61228 నం. 61228
రాయల్ స్టార్ వజ్రములు
గ్యారంటీ పాను గెట్టిడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.
బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.
ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,
షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

కావలెను

ఆంధ్రజిల్లాలలో మా కంపెనీ నిప్పు పెట్టెలు అమ్మడానికి ప్రతినిధులు కావలెను. వెంటనే ఇంగ్లీషులో వ్రాసికొనుడు. Sales Manager, Standard Match Industries Ltd., 378, Hundred Feet Road, Mysore City.

విల్లుజబ్బుపత్రిలో ఖాయమైన ఒక మంత్రిసానివుద్యోగమునకు అర్హతగల వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వయసు, కులము, భోగట్ట అనుభవము తెలియపరచుచు, దరఖాస్తులు, చిట్టనలవ పోస్టు, చిట్టనలవ జాట్ మిల్సు కంపెనీ, లిమిటెడ్, మేనేజరుపేర పంపుకొనవలెను

నోటీసులు

మద్రాసు పోర్టుట్రస్టు

హార్బరు ఆఫీసువద్దనున్నూ, (2) సాడో స్ట్రీటువద్ద ప్యాసెంజర్ స్టేషన్‌దగ్గర నున్నూ రిఫ్రెషుమెంటు స్టాల్సు లీజుకు, రెండిటికినీ వేర్వేరుగా సీలుచేసిన టెండర్లు 1945 డిశంబరు 15-వ తేదీ పగలు 12 గంటల వరకు దినపు సంతకందారుచేత తీసికొనబడును. పెంటరుమరతులు, ట్రస్టు ట్రాఫిక్ మానేజరుగారినుండి స్వయముగా తెలిసికొనవచ్చును.

G. P. ALEXANDER,
Chairman, Madras Port Trust,
23rd November 1945.

తిరుపతి మునిసిపాలిటి

ఇందువల్ల తెలియచేయునదేమనగా 1-4-46 తేదీ మొదలు యీ క్రింద కనబరచిన రెట్లమేరకు జంతువాహనములపైన, పన్ను హెచ్చింపబడును, తిరుపతి మునిసిపల్ కమిషనరు 4-8-45 తేదిన తీర్మానించియున్నారు. యీ విషయమై 1-1-46 తేదీలోపల రాటకు ఆక్షేపణలను మునిసిపల్ కమిషనరు & స్పెషల్ ఆఫీసరువారు విచారించి తీర్మానింతురు.

ప్రతి సైకిలుకు	ప్రతి ఆరుమాసములకు	రూ 2.
ప్రతి బండికి	,, ,,	,, 4
ప్రతి ఎద్దుకు	,, ,,	,, 1.
ప్రతి పందికి	,, ,,	అ 8
ప్రతి మేకకు	,, ,,	అ 8.

తిరుపతి, 21-11-45. } కమిషనరు & స్పెషల్ ఆఫీసరు.

ఘదరాసు ప్రెసిడెన్సీ, అనంతపురం

జిల్లాలో చేరిన తాడిపత్రిలో మెసర్స్ మేఘరాజ్ జస్‌రాజ్ అనేపేరుతో జవుళ్ళి, నూలువ్యాపారముచేయుచుండిన మేఘరాజ్ సర్‌సింగ్‌జీ, జస్‌రాజ్ హిందూజీ, దలీచెంద్ ఫూల్‌చెంద్, ప్రతాప్‌చెంద్ కాలూజీ, వీరి యొక్క పార్టనర్ షిప్‌లోనుండి భాగస్థుల అంగీకారముతో సంవత్సరము 2001 ఆశ్వీజ బి 30 లు (4-11-1945) నుండి, మేఘరాజ్ సర్‌సింగ్‌జీ అనే ఆయన చాలించుకున్నాడని తెలియచేయడమైనది.

చాలించబడిన యీ ఘరంనకు రావలసిన, ఘరం యివ్వవలసిన బాకీలను తీసికొనుటకున్నూ, యిచ్చుటకున్నూ జస్‌రాజ్ హిందూజీ దలీచెంద్ ఫూల్‌చెంద్, ప్రతాప్‌చెంద్ కాలూజీగార్లు కర్తలు. పైచెప్పబడిన వ్యాపారము, మేఘరాజ్ జస్‌రాజ్ అనే పేరుతోనే వీరు సాగింతురు.

ఈ 1945 సంవత్సరం నవంబర్ 22-వ తేది.

(సం) మేఘరాజ్ సర్‌సింగ్‌జీ,
(సం) జస్‌రాజ్ హిందూజీ,
(సం) దలీచెంద్ ఫూల్‌చెంద్,
(సం) ప్రతాప్‌చెంద్ కాలూజీ.

గుంటూరు నూకా వెంకటరత్నం గారి కుమారులును, నా భర్తయు సదు నూకా గోపాలకృష్ణయ్యగారు దున్నపతలకు లోబడి నా మనోవర్తిహక్కునను, మైనరుకుమారుడు రఘునాథరావుకు అవిభక్త కుటుంబ ఆస్తులయందును సమహక్కునను, మైనరుకొమార్తె నాగనాథకుమ్మకు మనోవర్తి విషయాలు శుభకార్య ఖర్చులు హక్కులకును భంగముగా, అన్యరహితములగు వారి స్వంత కర్చులకుగాను, అవిభక్త కుటుంబ పితార్జితపొస్తులకు కొన్నిటిని విక్రయించియు, మరికొన్నిటిని విక్రయింప ప్రయత్నించియున్నారు. వారు చేయు అన్యాక్రాంతములు న్యాయశాస్త్రరీత్యా, నా హక్కులకు బాధింపజాలవనియు, వల్లనేరవనియు తెలియపరచవలయునని.

నూకా అమృతమల్లితాయారమ్మ,
నెం. 12గ, వరదాసు త్రియప్పన్ స్ట్రీట్,
మద్రాసు.

వజ్రామృతం (రిజిస్టర్డ్)

సుప్రసిద్ధ వైద్యుల మీదను కొన్నిసమయముల లోనే అద్భుతగుణము నిచ్చును. అతిశయోక్తి కాదు. వాడిచూడుడు. ధర్లను పుచిలము. యేజంట్లు కావలెను. ప్రిన్సిపల్ 1 కి రు 0-0-6. పోస్టేజి వేరు. డాక్టరు జె. వరసింహారావు చౌదరి, మంగళగిరి, గుంటూరుజిల్లా.

గంటల పంచాంగం

పార్థివ సం॥ కార్తిక బ॥ అష్టమి మంగళవారము

1945 సం॥ నవం 27 మంగళవారం మం॥ అ ప 10 56 పూ తె 4-45 వర్జ్యం ప 11-52 మొ 1-33 వ.

బ॥ నవమి నవం 28 బుధవారం బు॥ న ప 11-44 ఉ॥ పూర్తి వర్జ్యం ప 12-26 మొ 2.9 వ.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ కార్తిక బ॥ అష్టమి మంగళవారము

ప్రభుత్వ జోక్యం

భారతదేశములో ఎన్నికలు వీలైనంత స్వేచ్ఛావాతావరణములో జరుగునట్లు చూచెదమని ఇండియా సహాయకార్యదర్శి హెండర్సన్ హామీ ఇచ్చియుండెను. నోటరుల జాబితాలను సాధ్యమైనంతవరకు తాజాగా చేయుటకు సర్వప్రయత్నములు జరుగునని బ్రిటిషు ప్రధాని, భారత రాజప్రతినిధి ప్రకటించియుండిరి. ఇటీవలి ఘటనలను పరిశీలించిన సహాయ కార్యదర్శి హామీగాని, ప్రధాని, రాజప్రతినిధి ప్రకటనలుగాని మనస్ఫూర్తిగా సహృదయంతో చేసినట్లు కన్పించదు. విముక్త తూర్పు యూరపు దేశముల ఎన్నికల విషయమున ఎక్కడ లేని శ్రద్ధాసక్తుల ప్రదర్శించిన బ్రిటిషు ప్రభుత్వము, భారత ఎన్నికల విషయమున ఇట్టి విపరీత విధానమును అవలంబించుటవల్ల బ్రిటిషు సంకల్పముల గురించి, వాగ్దానముల గురించి అనేక సందేహములు ఏర్పడుచున్నవి.

ఎన్నికల ప్రచారము సాగించుటకు పూర్తిగ నిరోధములు తొలగినవని చెప్పుటకు వీలులేకున్నది. వాక్ స్వాతంత్ర్యము, సమావేశ స్వేచ్ఛ అరికట్టబడినవి. భారత జాతీయ సేనకు సంబంధించిన ఊరేగింపులుగాని, సభలుగాని జరుపవీలులేదని ఈ రాష్ట్రములోనే గాక, ఇతర రాష్ట్రములందును ఉత్తరువులు జారీ అయినవి. మధుర, కలకత్తా, బొంబయి పట్టణములలో పోలీసువారు కాల్పులు కూడా సాగించిరి. కాంగ్రెస్‌వారి ఎన్నికల ప్రచారమున భారతజాతీయసేన ప్రస్తావన రాకుండుటకు వీలుగాదు. కాంగ్రెసుసభలలో భారత జాతీయ సైనికుల విముదలచేయవలసిన దని, ఢిల్లీలో జరుగు విచారణను ఉపసంహరించుకోవలసినదని ప్రభుత్వమును హెచ్చరించుచు తీర్మానములు గావింపబడకుండుట దుర్లభము. సిమ్లా సమావేశమును ముగించివేస్తూ లార్డ్ వేవెల్ వెల్లడించినభావములు భారతీయులలో కలిగించిన సద్భావము, సమాధాన ధోరణి పూర్తిగ మార్పు చెందినవని బ్రిటిషు ప్రముఖులు కాంగ్రెసు నాయకుల విమర్శించుచున్నారు. కాని ఇందుకు భారత దేశమందలి బ్రిటిష్ ప్రభుత్వాధికారుల విధానమే కారణమని వీరు గ్రహించుట లేదు.

స్థానికాధికారులు, ఎన్నికలు సమీపించుచున్న కొద్ది వెనుకటి ధోరణినే అవలంబించుచుండుట వలన, కాంగ్రెస్ అభ్యర్థులకు లభించనున్న విజయమును నివారించుటకు ప్రత్యక్షముగానూ, ప్రచ్ఛన్నముగానూకూడా బ్రిటిషు అధికారులు ప్రయత్నము చేయుచున్నట్లు తలంపవలసియున్నది. అధికారులు ఎట్టి విధానమును అనుసరించినను ఎన్నికల ఫలితములం దెట్టి మార్పు రాబోదు.

ఇక వోటరుల జాబితావిషయములో ముఖ్యంగా మద్రాసు ప్రభుత్వము అనుసరించుచున్న విధానము హేయముగ నున్నది. నిర్బంధమునందున్న కాంగ్రెస్ వారందరి వోటు రద్దుచేయుటకు అధికారులు ఉద్యమించినట్లు స్పష్టమగుచున్నది. 1941 వోటరుల జాబితాను ఆధారముగ తీసుకొని, ఆనాటికి వోటు అర్హత పొందకను, నేటి కట్టి అర్హతలను పొందియున్నవారికి వోటుహక్కు లభించునట్లు చూచుటకు బదులు అధికారులు అన్ని అర్హతలు ఉండియు, కేవలము వారి వారి నియోజకవర్గములందు 120 రోజు లుండ లేదను నెపమున లోగడ గల అర్హతను రద్దుచేయ నిర్ణయించిరి. అట్లు నివసించుటకు వీలుగాకుండా చేసిన అధికారవర్గ మీనాడు వారట్లు నివసించియుండనందున వోటుఅర్హతనుకోల్పోయిరనుట ఎట్టి నీతియో తెలియదు.

ఇట్టి నిబంధనవల్ల కాంగ్రెసు ప్రముఖులు పలువురు వోటులే కుండా పోవలసివచ్చును. అట్లు చేయుటే ప్రభుత్వ ఉద్దేశ్యమైనట్లు కన్పడుచున్నది. అధికారుల ఈ సంకుచిత విధానమువల్ల భారత రాజకీయములకు మెడ బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి ఎట్లున్నదో స్పష్టమగుచున్నది. బ్రిటిషు ప్రభుత్వము వాస్తవముగ రాష్ట్ర ఎన్నికల ఫలితములు ప్రకటింపబడిన అనంతరము రాజ్యాంగపరిషత్తును ఏర్పాటుచేయదలచిన ఇట్టి విధానమును విరమించుకొని, అట్టి పరిషత్తులో సరియైన ప్రజాప్రతినిధులు పాల్గొనుటకు అనకాశము కల్పించుట అవసరము.

రాయలసీమను నిజాముకు యిచ్చివేయవలెనట

ఒకరేవుగూడ నిజాముకు అవసరమని సయ్యదాలీ

హైదరాబాదు, నవంబరు 24: చత్తమండలములను నిజాముకు తిరిగి యిచ్చివేయవలెను. హైదరాబాదు వాణిజ్యము పెంపొందుటకై ఒకరేవును గూడ నిజాముకు యిచ్చివేయవలెను అని కేంద్ర మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్‌మీన్ 17వ సమావేశములో వ్యక్తులు వహించుచు అబ్దుల్ సయ్యద్ అలీగారు కోరిరి. విద్యా విషయకముగాను, ఆర్థికముగాను హైదరాబాదు నిరుపకబడి యుండుటచేత తాము నిజాముక్రింద్రికి వెళ్లనయిష్టులై యున్నారని దత్తమండలవాసులు గావించుచున్న వాదనను సయ్యదాలీగారు అంగీకరింపలేదు. హైదరాబాదు వాణిజ్యాభివృద్ధికై మచిలీ బందరుగాని, విశాఖపట్నంగాని, గోవాగాని హైదరాబాదుకు అవసరమని ఆయన చెప్పెను. (అ. ప్రె.)

"భారతదేవి" సంపాదకునిపై రాజద్రోహ కేసు

మదరాసు, నవంబరు 24: "భారతదేవి" తమిళ దినపత్రికలో రాజద్రోహకరమైన వ్యాసం ప్రచురించిన నిమిత్తమై అరెస్టు చేయబడి జెయిలుపై పడలబడియుండిన ఆ పత్రిక సంపాదకుడు శ్రీ యస్. రామరత్నం, ప్రచురణకర్త శ్రీ యస్. వి. స్వామిగారలు యీ వారి రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు యస్. యం. హుసేన్‌గారి ఎదుట హాజరైరి ప్రాసిక్యూషను సాక్షులు నలుగురు ఉన్నారనీ కేసు ఒక వారంరోజులు వాయిదా వేయాలనీ క్రౌను ప్లీడరు కోరాడు. డిఫెన్సుతరఫున యింకా దీర్ఘకాలం వాయిదా కావలసిన శ్రీ టి. యం. కస్తూరి గారు కోరగా కేసు డిశంబరు 11 వ తేదీకి వాయిదా వేయబడెను. కే. అల్లాడి కృష్ణస్వామి అయ్యరుగారు, శ్రీ వి. రాజగోపాలాచారి, ప్రభృతులు యీ కేసులో డిఫెన్సు తరఫు వాదిస్తారు.

బరంపురంలో ఓడ్రుల అసభ్యప్రవర్తన

డాక్టర్ పట్టాభి ప్రభృతులకు గాయాలు!

ఆంధ్రకాంగ్రెస్ నాయకులకార్లపై రాళ్లు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

బరంపురము, నవంబరు 25: నిన్న సాయంత్రము డాక్టరు పట్టాభిసీతారామయ్యగారు యిక్కడికి వచ్చినప్పుడు కొడిలు పోకిరితనముతో ప్రవర్తించినారు. రాళ్లురువ్విరి. పట్టాభి సీతారామయ్యగారికి గాయాలున్నూ అయినవి.

డాక్టరు పట్టాభిగారు యిక్కడికి ఎన్నికల ప్రచారముకొరకు వచ్చినారు. బరంపురం ఉత్కళ సమ్మేళనమువారు నల్లజెండాల ఊరేగింపు సాగించినారు. "పట్టాభి వెనకకు పో" "పట్టాభి ఊరియాల శత్రువు." అని అట్టలమీద పెద్ద అక్షరాలతో వ్రాసి నల్లజెండాలతో ఓడ్రులు బయలుదేరినారు. చాలా ఉద్రేకము కలిగించే ఉపన్యాసములు ఓడ్ర నాయకులు చేసినారు.

ఏ. వి. సుబ్బారావుగారు (ప్లీడరు) బి. వి. యన్. సత్యనారాయణగారు, డాక్టరు పి. సత్యనారాయణగారు, వి. కె. వి. రాజుగారు ముందు కారులో వచ్చినారు, వారి కారు రాగానే రాళ్లు రువ్విరి. దుమ్మెత్తిపోసినారు. కారులో ఉన్నవారిని కర్రలతో కొట్టినారు. ఇంతలో డాక్టరు పట్టాభి సీతారామయ్యగారున్నూ ఉత్తర విశాఖపట్నం కాంగ్రెసు కమిటి ప్రెసిడెంటు కరిమెళ్ల కుమారస్వామిగారున్నూ గౌతులచ్చన్నగారున్నూ ఉన్న కారు వచ్చింది. ఈ కారునున్నూ ఆపివేసినారు. ఘోరము అయినదనుకుంటి జనము ఈ కార్లచుట్టూ మూగినారు. పోలీసువారు జనాన్ని నిగ్రహించలేకపోయినారు. రాళ్ల వాన ఆరడంభము అయింది. ఆకాశము వరకూ రుమ్ము లేగింది. కారులో ఉన్న డాక్టరు పట్టాభిగారు మొదలయినవారు రుమ్ములో కూరుకొనిపోయినారు. డాక్టరుగారిని ముందుకుంచిన్నీ వెనకనుంచి రాళ్లతో కొట్టినారు. విశ్వనాథము వగయిరాలకున్నూ దెబ్బలుతగిలినవి. కారుడ్రైవరుకు తలమీద దెబ్బలుతగిలినవి. ఆతగ్గాణ్ణి ఆస్పత్రికి పంపించవలసి వచ్చింది. డ్రైవరు లేకుండా కారు నిలిచిపోయింది. వి. కె. వి. రాజుగారి కొమారుడు నారాయణమూర్తి రాజుగారి మర్దుగు చించివేసినారు. ఆ కారును రాజుగారే మెల్లిగా నడపకుంచి మనుష్యులు తోస్తూఉండగా తోలుకొనిపోయినారు. ఆర్డ్‌మైలుదూరము పోయేవరకున్నూ ఊరేగింపు బయలుదేరిన వారు రాళ్లురువ్వుతూ కారువెనక వచ్చినారు. అరడజన్‌మంది కాన్‌స్టేబుల్స్ ఉన్నప్పటికిన్నీ పోలీసువారు ఏమీ చేయలేకపోయినారు.

అరమైలుదూరము కారుపోయిన తరువాత రిజర్వుపోలీసులు వచ్చినారు. అప్పుడు నల్లజెండాలవారు వెనకకు వగ్గినారు, కారు విశ్వనాథదాసుగారి ఇంటికి పోయింది. అక్కడ డాక్టరు పట్టాభిగారు ఒకగంటఉండి ఆంధ్రభాషావర్ధని సమాజమునకు ఊరేగింపుతో వచ్చినారు.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు రెండుగంటలసేపు అక్కడ ఉపన్యసించినారు. కాంగ్రెసు అభ్యర్థి నారాయణమూర్తిగారికే ఓటు యివ్వవలసిది అని చెప్పినారు.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు కారులో ఇచ్ఛాపురమునుంచి బరంపురము వచ్చినారు. బరంపురము ఊరిబయట పయిన చెప్పిన గల్లంతుఅంతా జరిగింది అని తెలుస్తూఉంది).

ఈ వర్తమానము సందర్భములో అపోసిషన్ పేపర్ ప్రెస్‌వారు తెలియజేసిన వివరాలు.

పట్టాభి సీతారామయ్యగారు వచ్చిన కారు డ్రైవరుకు దెబ్బ దగలమీద తగిలింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

నల్లజెండాలవారు రాళ్లు రువ్వడములో ఒక పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరుకున్నూ రాతిదెబ్బ తగిలింది.

కారును వెంబడించిన పోలీసువారు మధ్యమధ్య రాళ్లు రువ్విన మూకను చెత్తాలతో కొట్టినారు.

కారు టవున్‌హాలు ప్రాంతాలుకువచ్చే సరికి జిల్లా మేజిస్ట్రేటు పరాంగారున్నూ పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు మహాపాత్రగారున్నూ వచ్చినారు.

ఒరిస్సా మాజీ ప్రధాన మంత్రి ఆ పాయంత్రము జరిగిన చర్యలను తీవ్రముగా నిరసిస్తూ ఒక ప్రకటనము చేసినారు.

అసమ్మతి సభలు

(1-వ పేజీ తరువాయి)

తుణతేకుండ కాల్చినందుకు అసమ్మతి తెలుపుటకై నష్టపడిన కుటుంబములకుసానుభూతి తెలుపుటకై ఈ సంఘటనల విషయమై నిష్పాక్షిక విచారణ జరుపుటకు అనధికార విచారణసంఘ మేర్పరుప వలెనని కోరునట్టి తీర్మానము సభలో గావింపబడెను.

సభాధ్యక్షత వహించిన శ్రీ నవకృష్ణ చౌదరిగారు ఉపన్యసించుచు సుభాషు బోసుగారికి మహాత్ముని తో సమానస్థానమివ్వవలెనని చెప్పిరి. మహాత్ముడు దౌర్జన్య విరహితముగా పోరాడవలెనని చెప్పు నాయకుడని, బోసుగారు దౌర్జన్య సహితముగా పోరాడవలెనని చెప్పు నాయకుడని, ఈ రెండుమార్గములలో దేనియందు నమ్మకముకలదో దాని ననుసరించి స్వాతంత్ర్యమునకై పోరాడుట ప్రజల ముఖ్య కర్తవ్యమని ఉద్బోధించిరి. సేడు పట్టణము నందలి దుకాణములు, మార్కెట్లు, విద్యాభోధన సంస్థలు మూతపడియుండెను.

(అ. ప్రె.)

పట్టప్రదానసభ సమయమున పిక్కెటు చేయలేదు

పాట్నా, నవంబరు 25: కలకత్తా కాల్పులఫలితంగా యిప్పటి విద్యార్థులలో రేగ్రేపిన అశాంతి చాలవరకు తగ్గినది. విశ్వవిద్యాలయ పట్టప్రదాన సభను బాయ్‌కాటు చేయవలెనని విద్యార్థులు తీర్మానించి యుండిరిగాని బల్లరి చిల్లరపనులు చేయవలదని నాయకులుద్బోధించుటచే అ ఖండ నిమిషములో సెనేటుహాలును పిక్కెటు చేయకుండుటకు వారు నిశ్చయించిరి. పట్టప్రదాన సభకు జిల్లాదలచిన వారిని చల్లనిచ్చిరి. అధికారులు గూడ చాలనియమనిగ్రహములతో ప్రవర్తించి, విద్యార్థులు పోలీసు ఆటక్షుభ్నంగా లైసెన్సులేని ఊరేగింపుచేసినను ఒక్క విద్యార్థినైనను అరెస్టుచేయలేదు. విశ్వవిద్యాలయాధికారులు గూడ పోలీసువారి సహాయము కైకొన నిరాకరించిరి.

కరాచీ

కరాచీ, నవంబరు 25: శాంతియుతముగాను, ఆయుధ విరహితముగాను ప్రదర్శనలు గావించిన కలకత్తా విద్యార్థులపై బెంగాలు ప్రభుత్వమువారు సుభాషులు కాల్పించి జనసమ్మతము, చాలమందికి గాయములు కలిగించినందులకు భీతిచెందిచ్చు తీర్మానము నొకదానిని కరాచీ భారతీ పత్రిక సంఘము నిన్న గావించిరి. అధికారుల జైళ్లకు శనివారము సంతోషము వలబుచ్చిరి. కలకత్తా పోలీసులు అత్యాచారములు గావించిరను ఆరోపణపై నిష్పాక్షికమైన విచారణ జరిపించవలెనని కోరిరి. మరణించిన, గాయపడిన వారి కుటుంబముల యెడల శనివారు సానుభూతి వెల్లడించుచు, ప్రదర్శనలు చేసువారు శాంతియుతముగా నుండవలెనని హెచ్చరించిరి.

(అ. ప్రె.)

ఇండోనీసియా

(1-వ పేజీ తరువాయి)

సంఘాధ్యక్షుడూ, ప్రధాని అయిన సుల్తాన్ షరీర్, సమాచారశాఖమంత్రి షరీఫుద్దిన్, జాతీయసంఘ ఉపాధ్యక్షుడూ, న్యాయశాఖామంత్రీ అయిన సోవాందీ దిగువన కూర్చున్నారు.

షరీర్ ప్రారంభోపన్యాసం

సుల్తాన్ షరీర్ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇట్లా అన్నాడు: కిందటేసారి మనం అక్టోబరు 15 న సమావేశమైనాము గడచిన సమాసంరోజులలో మనం కాలంతో పందెం వేసి నుంచుకుపోతున్నామన్న భావం నాకు కలిగింది. మన పరిస్థితి బలంగా ఉన్నసంగతి నాకు తెలుసు. కాని ప్రస్తుత స్థితిగతులు చాలా క్లిష్టమైనవి. మన ప్రజలలో చాలామందిని నిరాశ ఆవరిస్తోంది. ఈ సమావేశానికి ఆస్ట్రేలియాది రాకపోవడం అనార్యమయింది. మన జాతి జీవన్మరణ సంగ్రామంలో చిక్కుకుంది. సురబాయా, సెమరాంగ్ మొదలైనచోట్ల యుద్ధం జరుగుతున్నదని నాకు తెలుసు. కాని ఈ స్థితిగతులవల్ల మనవృత్తిని మారకుండా చూసుకోవాలి.

దేశంకోసం ప్రాణాలను త్యాగంచేసిన వారికి జోహారు లర్పిస్తూ సేనాధ్యక్షుడికి సందేశాలు పంపుతున్నాము. నాయకత్వం ప్రభుత్వం చేతుల్లో ఉండాలన్నదే నేను చెప్పేది. నేను అనుసరించవలసిన కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్ణయిస్తుంది.

స్థితిగతులు ఇట్లా ఉన్నా మనపరిస్థితి బలంగానే ఉన్నది. మన కిష్టంలేని మార్గాన్ని తొక్కించడం ఇతరపక్షాలకుసాధ్యం కాని విషయం. (షరీర్ ఈ మాట అన్నప్పుడు సభ్యులు, అతిథులు వచ్చివారిని, బ్రిటిషువారిని ఉద్దేశించే విమాట అన్నారేమి అనుకున్నారు.)

తర్వాత షరీర్ ఇతరసభ్యుల్ని వచ్చినారి అభిప్రాయాలు తెలుపవలసిందిగా కోరాడు.

అశాంతి తీవ్రత

ఇండోనీషియాలో ప్రస్తుతం మీద అశాంతి తీవ్రంగానే ఉన్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు. జాగ్‌జకర్తా, సోరాకర్తాలలోని రేడియోలు ధ్వంసం చేయబడినమీదట ఉద్రేకం కలిగించే ప్రసంగాలు ప్రసారం కాకుండా చూడవలసిందని నిరోధాజ్ఞ ఆవరిస్తోంది. ఈ సమావేశానికి ఆస్ట్రేలియాది రాకపోవడం అనార్యమయింది. మన జాతి జీవన్మరణ సంగ్రామంలో చిక్కుకుంది. సురబాయా, సెమరాంగ్ మొదలైనచోట్ల యుద్ధం జరుగుతున్నదని నాకు తెలుసు. కాని ఈ స్థితిగతులవల్ల మనవృత్తిని మారకుండా చూసుకోవాలి.

చైనా అంతర్యుద్ధము

కమ్యూనిస్టు ప్రతినిధి వ్యాఖ్య

లండన్, నవంబర్ 20: ప్రస్తుతం జరుగుచున్న చుంకింగ్ రాయబారాలలో కమ్యూనిస్టుల ప్రతినిధిగా ఉన్న జనరల్ చూ ఎన్‌లాయ్, "పీపిల్స్ లిబరల్ న్యూస్ క్రానికల్"లో కమ్యూనిస్టులు తమకు కేంద్ర ప్రభుత్వంతో కలిగిన వివాదము శాంతియుతంగా పరిష్కరించగోరుతున్నారని ఉద్ఘాటించాడు. జనరల్ ఇలా వ్రాశాడు: "దురదృష్ట వశాత్తు కమ్యూనిస్టు పార్టీ చాలా తీవ్రస్థాయి లెదుర్కొవలసివస్తోంది. రాయబారాలు సుమ్మరంగా జరుగుచున్న సమయంలోనే, జాతీయ ప్రభుత్వము యొక్క మిలిటరీ కౌన్సిలువారు బందిపోట్ల నణచివేయవలసినదని వివిధ రంగాలలోని సేనా నాయకులకును ఉత్తరువులు జారీచేశారు. (కూమింటాంగ్ కమ్యూనిస్టులకు బందిపోట్లు అనే నామకరణం చేసింది) రాకపోకలు బాగు చేయవలెననీ, జపాను వారిని నిరాయుధ మొనర్చవలెననీ విమోచిత ప్రభుత్వసేనలు విమోచిత ప్రదేశాలలోకి చొచ్చుకొనిపోయి జపాను ప్రతికూల సేనలతోకూడా పోరాడుతున్నవి. కేంద్రప్రభుత్వంతో తమరాజకీయ సమస్య పరిష్కారమయ్యేవరకు వేచిఉండాలనే ఉద్దేశ్యంతో ఈ సేవలు చెయ్యిచేసుకోకుండా ముందు వెనక్కు తగ్గినవి. కాని చిట్టచివరకు ఆత్మరక్షణకై యుద్ధచర్యలనవలంబించవలసివచ్చింది ఈవిధంగా అంతర్యుద్ధం ప్రారంభమైంది."

చైనాలో ఎమెరికా అనుసరిస్తున్న విధానమును విమర్శిస్తూ జనరల్ ఇలా వ్రాశాడు: "ఎమెరికావారుకూ కూమింటాంగ్ సేనలను కీలకప్రదేశాలకు చేరుస్తున్నారు. ఓడలమీదనుంచి దిగేటప్పుడు వారికి అంగరక్షగా ఉంటున్నారు. గస్తీ తిరిగి వైత్వేలు కాపాడి పెడుతున్నారు. ఆర్థికంగా వస్తుసాయం చేస్తున్నారు. ఇదేకాకుండా కూమింటాంగ్ సేనలకు బాసటగా నిలిచి యుద్ధచర్యలలోకూడా ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు.

మిత్రరాజ్యాలు ఈవిధంగా తమ అంతర్వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని చైనీయులు భావిస్తున్నారు.

అట్లాంటిక్ చార్టర్ పోకడలో, ప్రజాస్వామ్య పద్ధతిన తమ జాతీయ సమస్యలను తమ్ము పరిష్కరించుకొన నివ్వవలెను.

చైనా అంతర పజాస్వామ్య ప్రాతినిధ్య ప్రభుత్వముండవలెను.

శాంతిసమయమైన పరిస్థితులు స్థాపింపబడినవే, ముఖ్యంగా, కమ్యూనిస్టులను సాతమార్చవలనే ఉత్తరువు రద్దుచేయబడనట్లే చైనాను పునరుద్ధరించి స్వాధ్యాయము నెలకొల్పుట సాధ్యముకాదు."

మోలటావ్‌తో ఇరాన్ రాయబారి సంప్రతింపులు

మాస్కోలోని ఇరాన్ రాయబారి మహమ్మద్ అజీమ్, రష్యా విదేశాంగ మంత్రి మోలటావ్ ఇద్దరూ నిన్నటి కలుసుకొని అజెర్‌బైజాన్ రాష్ట్రంలోని అశాంత పరిస్థితి విషయమై సమగ్రంగా, మనసులు విప్పుకుని సంప్రతించారనీ, త్వరలోనే అజెర్‌బైజాన్ సమస్య పరిష్కారం కాగల సూచనలు కనపడుతున్నాయనీ అమెరికా ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాశాడు.

ఇరాన్ రాజ్యాధికారాన్ని రష్యా గౌరవించి లీరుతుందని మోలటావ్ చెప్పాడని తెలుస్తున్నది.

ఓటరుల నివాసార్హత

డిటెన్యూలకు ప్రతిబంధకం

మదరాసు, నవంబరు 25: ఓటరుగ నెక్కాద్గవారు 1946 మార్చి పూర్వం 120 రోజులు నియోజకవర్గ ప్రాంతములందు నివాసముండాలను ఎన్నికల నిబంధన పూర్తిగ అనుసరింపబడునని, అది పార్లమెంటు నిర్ణయమనుచే రాష్ట్ర ప్రభుత్వం సవరింపలేదని ప్రభుత్వ వర్గాలందు విచారింపగ తెలియుచున్నది.

ఈ నిబంధన ప్రకారం డిశంబరు 1 వ తేది పూర్వం విడుదలయిన డిటెన్యూలే ఓటరుల జాబితాలో చేరెదరు. ఆతరువాత విడుదలయినవారు, పెరోలుపైనగూడ 120 రోజులు స్వస్థానమున 1944 లో నివాసం లేనివారి పేర్లు ఒకవేళ రాష్ట్ర అసెంబ్లీ ఓటరుల జాబితాలో చేరియున్నను, రిజైజింగు అధికారులు లేమంత తాసుగాని, ఇతరుల ఆక్షేపణపైగాని తొలగింపవచ్చును.

కనుక, పెద్దమంది కాంగ్రెసు పెద్దల పేర్లు ఓటరుల జాబితాలోనుండి జారిపోగలవు. కాంగ్రెసు ఉన్నతాధికారవర్గం వారు, యీ విషయమున ఆందోళనచేసి, పార్లమెంటులోనే చట్టనిబంధన మార్పించవలసి యుండునని యిటు రాజకీయరంగములం దనుకొనుచున్నారు.

శిక్షనొందిన రాజకీయ నాయకుల విషయమునందుమాత్రం వారు దరఖాస్తుపెట్టుకుంటే శాసనసభల అభ్యర్థులుగ నుండుటకు ప్రభుత్వమువారు అంతు తొలగించి అనుమతించి సంసిద్ధులుగనున్నారు. తెన్నేటి విశ్వనాథంగారికి కె. ఎల్. నరసింహారావుగారికి అట్లు అంతు తొలగించి, ఓటరుల జాబితాలో చేరుటకుగల అంతులనుమాత్రం రాష్ట్రప్రభుత్వమువారు తొలగింప వీలులేదనియు, అది న్యాయసూత్రమునకు సంబంధించిన దనుటచే న్యాయస్థానాలే నిర్ణయించవలసి యుండునని యిటు రాజకీయరంగములం దనుకొనుచున్నారు.

శిక్షనొందిన రాజకీయ నాయకుల విషయమునందుమాత్రం వారు దరఖాస్తుపెట్టుకుంటే శాసనసభల అభ్యర్థులుగ నుండుటకు ప్రభుత్వమువారు అంతు తొలగించి అనుమతించి సంసిద్ధులుగనున్నారు. తెన్నేటి విశ్వనాథంగారికి కె. ఎల్. నరసింహారావుగారికి అట్లు అంతు తొలగించి, ఓటరుల జాబితాలో చేరుటకుగల అంతులనుమాత్రం రాష్ట్రప్రభుత్వమువారు తొలగింప వీలులేదనియు, అది న్యాయసూత్రమునకు సంబంధించిన దనుటచే న్యాయస్థానాలే నిర్ణయించవలసి యుండునని యిటు రాజకీయరంగములం దనుకొనుచున్నారు.

ఓటర్లుగా తొలగించబడిన డిటెన్యూలు

శ్రీ వెంకట్రావుగారి ప్రకటన

ఎమంచిలి, నవంబరు 26: ఆంధ్రరాష్ట్రకాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీకళా వెంకట్రావుగారు ఇట్లా ప్రకటిస్తున్నారు:- ఈ నెల 21 వ తేదిన ప్రకటింపబడిన రాష్ట్ర అసెంబ్లీ ప్రిలిమినరీ ఓటర్లజాబితా నుంచి కొందరు కాంగ్రెసువారి పేర్లను రిజిస్ట్రేషను ఆఫీసర్లు తొలగించినట్లు పత్రికలలో పడ్డవార్తలచూశాను. "నివాసము" నకు సంబంధించిన నిబంధనకు ప్రభుత్వమువారిట్టి అర్థము కన్పించుట దురదృష్టము. అయినా అట్టివారంతా తమహక్కుల పునరుద్ధరణ చేయగా తమ తమ రిజిస్ట్రేషను ఆఫీసర్ల ఎదుట వెంటనే డిసెంబరు 4 వ తేదీలోపున తమదరఖాస్తులను 5 వ ఫారములో దాఖలుచేయ గోరుచున్నాను. ఈ క్లయిము అస్తిహక్కు గనుకనుంచి దాఖలుచేయుట మంచిది. ఈవిషయమై ప్రఖ్యాత న్యాయవాదుల అభిప్రాయములను నేను సంపాదించియున్నాను. అది అచ్చులో ఉన్నది. అచ్చయిన వెంటనే అన్ని జిల్లా కాంగ్రెసు సంఘాలకు పంపింతును. రిజిస్ట్రేషను అధికారుల ఎద

ఒక శతాబ్దం పూర్వము

★ 1820 లో ఫ్లారెన్స్ నైటింగేల్ జన్మించెను. ఆమె తన జీవితమును మానవకోటియొక్క బాధోపశమనమునకు అంకిత మొనర్చి నర్సింగు వృత్తికి గౌరవము తీసుకవచ్చెను.

★ 1920 లో మా కంపెనీ కొద్దిలో స్థాపింపబడెను. అప్పటినుండి క్రమముగా వృద్ధిజెందుచున్నది. రోగుల వ్యాధి వుపశమనమునకుగాను వైద్యులకు నర్సులకు అవసరమైన రబ్బరు పరికరములను సప్లయి చేయుచున్నాము.

మేము తయారుచేయునవి: రబ్బరు గుడ్డ, వేడినీటి సంచులు, మంచుగడ్డ సంచులు గాలి పరుపులు, తలగడలు, గాలిచుట్లు, కూపనలు, సర్జికల్ ఆప్రన్ గుడ్డలు సర్జికల్ చేతి తొడుగులు వగైరా.

బెంగాల్ వాటర్ ప్రూఫ్ వర్క్సు (1940) లిమిటెడ్.

హాస్పిటల్ రబ్బరు పరికరములను తయారుచేయువారు

కలకత్తా ★ నాగపూర్ ★ బొంబాయి.

మూలవ్యాధి పీడితులు

మూలవ్యాధితో అనేకమంది బాధపడుతున్నారు. వారిలో మీరుగూడ కాలయాపన చేయకండి. "ఆల్ బట్ట్ పైల్ గాన్" అనేమందుపుట్టాల మంచిది. లోపలికి తీసుకోవలెను. శ్రేష్ఠమయిన ఔషధమని అందరు కొనియాడినది. అవస్థగాని, యెక్కువఖర్చు గాని లేకుండ అది మీవ్యాధిని పోగొట్టును. ఏవయసులోనైనా యటువంటి మూలవ్యాధి నైనా, ఎంత కఠినమైనదైనా, ఎంతకాలంనుంచి బాధపెడుతున్నదైనా మూలవ్యాధి యీమందు వెంటనే పోగొట్టును. ఇపుడే అమోఘమైన యీమందును వాడి శాశ్వతంగా యీ భయంకరవ్యాధినుండి విముక్తులకండు. ఖరీదు రు. 10/- పోస్టేజి వేరు. ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు: అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

తుపాను బాధితులకు సహాయము

ప్రభుత్వమువారు గట్టిగా పూనుకోవాలి

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి ప్రకటన

"తుపాను, ఉప్పెన, వరదలవల్ల కోస్తా జిల్లా లైదింటిలో వందలకొద్దీ ప్రాణనష్టం సంభవించింది. కోట్లకొద్దీ విలువ గల వరిచేలు, కొబ్బరితోటలు, అరటితోటలు, వెరుకుతోటలు నాశనమైనవి. అనేకమంది వీధులు నిరాశ్రయులై నిరాధారులైనారు. విశాఖ, తూర్పు గోదావరి మండలాల సంచారానంతరం ఈనెల 11-వ తేదిని తక్షణమే జిల్లా 1-కి అయిదేసి లక్షల చొప్పున ధనం కావాలనీ, వెంటనే కావలసిన అవసరా లేవో తెలుపుతూ సహాయం చెయ్యవలసిందిగా గవర్నరుకు వ్రాశాను. ఆ సూచన లన్నిటినీ పరిశీలిస్తున్నామని గవర్నరుగారు ఇవాళ నాకు వ్రాశారు. అధ్వయిజరు రామమూర్తిగారు గూడా సంచారం చేసి సగానికి సగం పంటనష్టం వచ్చిందనీ రెండో పంటకు నీళ్లు వదిలే విషయం, రెవెన్యూ రెమిషన్ల విషయమూ ఆలోచిస్తా మనీ హామీ ఇచ్చారు.

బాగా నష్టంవచ్చినట్లు రెవెన్యూబోర్డు మెంబరూ వ్రాశారు. కొంచెంశక్తిఉన్న వారంతా కొంపలు కట్టుకున్నారు. పూర్తిగా నిరాధారులకు తూర్పుకోస్తా కేంద్రసహాయసంఘంవారూ, పత్రికల వారు సేకరించిన నిధివల్ల జెడుపూతాటాకులూ, కర్రలూ సహాయం జరుగుతోంది. శ్రీ నారాయణ అగర్వాల్ గారి అధ్వర్యాన కలకత్తా మార్వాడీసంఘంవారూ సహాయానికి పూనుకున్నారు. ఉదారులైనవారంతా యథాశక్తిని ఇంకా సహాయంచేస్తారనటానికి సందేహంలేదు. ప్రభుత్వం వారుగూడా గట్టిగా తలచుకుంటే ప్రజలకు గలిగిన ఈ బ్రహ్మాండనష్టంలో, ఇప్పుడు జరిగే సహాయానికి తోడు, ఏ కొంచెమైనా బలం చేకూరగలదు." అని ఆంధ్ర రాష్ట్రకాంగ్రెసుసంఘాధ్యక్షులూ, మాజీ రెవెన్యూమంత్రియగు శ్రీ టంగుటూరిప్రకాశంపంతులుగారు తుపాను ప్రాంత సంచారం ముగిశాక ఆంధ్రపత్రిక ప్రతినిధితో ముచ్చటిస్తూ చెప్పారు.

శ్రీ ప్రకాశంగారు ఇల్లా చెప్పారు:-

ఈనెల 14-20 ల మధ్య పశ్చిమ కృష్ణా జిల్లాలో బెజవాడ, గన్నవరము, తాలూకాలు చాలామటకు చూశాను. సహాయ సంఘాన్ని ఏర్పరచి, కేంద్ర నిధినుంచి రూ 2 వేలు కోశాధికారి భావనారాయణగారికి వప్పజెప్పాను. శ్రీ గణపతిరావు, మద్దాలి జగన్నాథముగారల ఆదిరకు ఉన్న మొత్తములను వారికి వప్పజెప్పే ఏర్పాట్లు చేశాను.

గాంధీ ఆశ్రమ ప్రారంభోత్సవానికి హాజరై డా॥పట్టాభిగారితోపాటు రైతుల ప్రబోధంచేసికైకలూరుతాలూకామీదుగా భీమవరం తాలూకా చేరాను. 18 వ తారీఖున అక్కడ సహాయసంఘ సమావేశము జరిపి ఆజిల్లాకు కేంద్ర నిధినుంచి పంపిన రూ 10 వేలరూపాయల్లో రూ 5 వేలు నర్సాపురం తాలూకాకు, రూ 5 వేలు భీమవరం తాలూకాకు పంచాము. కొల్లేరు ప్రాంత గ్రామములు నష్టపడినచోట్ల సహాయపు ఏర్పాట్లు చేశాము. అన్నిచోట్ల గూడా సహాయము సాధ్యమైనంతవరకూ వెదుళ్లూ, తాటాకులూ, ఇతర గృహోపకరాలకు సహాయం వస్తురూపకంగానే ఉండేట్లు చూస్తున్నాము.

భీమవరంనుంచి నాయుడుపాలెం వరకూ వెళ్లి ఒకరాత్రి అంతా పడవ ప్రయాణం చేసి మధ్యగ్రామాలు చూశాము. భీమవరం నుంచి వీరవాసరం వెళ్లి, అక్కడ తుపానువల్ల ప్రాణములు కోల్పోయినవారి కుటుంబాలకు సహాయము చేశాము. చెట్టుపడి కాళ్లు విరిగిన కుటుంబాలకు ధన సహాయం చేశాము. ఆ గ్రామంలో నిరాధారులైనవారికి వెదుళ్లూ, తాటాకులూ సప్లయి చేసే ఏర్పాట్లు చూశాము. తర్వాత నర్సాపురం తాలూకాలోని మొగల్తురు వెళ్ళాము. శ్రీ దస్తుగారింట్లో మకాం చేసి, ఆ చుట్టుప్రక్కల ఉన్న బాగా నష్టపోయిన తీర గ్రామాలను చూశాము.

కాళీపట్నం వెళ్లి అక్కడ ప్రాణనష్టం కల్గిన నాల్గయిదు కుటుంబాలకు ధన సహాయం చేశాము.

ఈ ప్రాంతాల భీమవరం ప్రాంతాల కంటె గూడా నర్సాపురం సముద్రతీర గ్రామాలు ఉప్పెనవల్ల ఎక్కువదెబ్బ తిన్నవి. ఈప్రాంతాల పుష్కురు వందశవాలు కొట్టుకువచ్చినవని నర్సాపురం సబ్‌కలెక్టరు జోసఫ్ రెడ్డిగారి రిపోర్టు చెబుతోంది. నర్సాపురాన్ని కేంద్రంగా ఏర్పరచి ఈ చుట్టుప్రక్క గ్రామాలకు సహాయం ఏర్పరచవలెనని నా అభిప్రాయము.

ఈ విషయమై కలకత్తా మార్వాడీ సంఘంవారు చేయుచున్న సేవ ప్రశంసనీయము.

బందరు కోస్తాగూడా బాగా దెబ్బ తిన్నది. చల్లపల్లి రాజాగారిచ్చిన విరాళంలో దివితాలూకాలో వారికి చెందిన గ్రామాల్లో రూ 5 వేలు వెచ్చించటానికి ఏర్పాటు చేయడమైనది. కేంద్రనిధి నుంచి వచ్చిన రూ 11 వేలలోనూ 6 వేలు బందరు కోస్తాలో కష్టనష్టాలుపాలైన వారికి వెదుళ్లు



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండా చక్కని ఫొటోలను తీసుకొనే టట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. బాక్సు కెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4 హోల్డింగు రు. 13/- వ్యాసం పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

మీరు గూడ సౌఖ్యవతులుగా వుండవచ్చు

నేటినుండే "విజయ గర్భినోల్" మొదలుపెట్టండి. స్త్రీ సంబంధమైన వ్యాధుల కన్నిటికి అది రామబాణము.

Vijaya GHARBINOL
AN IDEAL UTERINE TONIC
THE VIJAYA PHARMACY, TRICHUR.

1

మృదులా, దిలీప్ కుమార్, షామిన్, ఆఘా, ముంతాజ్ ఆలి నటించిన
బాంబే టాకీస్ వారి గొప్ప సాంఘిక చిత్రము

జ్వార్ భాటా
(EBB & TIDE)

ఇందు మనోహరమైన సంగీతమును నృత్యములను ఆనందించుడు.
సికింద్రాబాద్ (డక్కన్) రాజేశ్వర్ టాకీస్‌లో
యిపుడు 2-వ వారము జరుగుచున్నది.

ఈస్టరన్ పిక్చర్సు రిలీజు.

నీకు బహుమతి విషయమై ఏ ఇంటిలోనికి కలుసుకొనుదు



ఒక ఇల్లు, ఒక తోట, బ్యాంకులో ధనము – ఇవి అనేక సంవత్సరములు కష్టపడి పనిచేసి విశ్రమించు నపుడు ప్రతివారు కోరుకొను బహుమతులు.

భవిష్యత్తులో నీకు కావలసిన బహుమతుల నిప్పుడే సులభముగా, మితవ్యయముతో ఎంచుకొనుము. నీవు విశ్రమించు సమయమునకు నీకు ఇవి నిశ్చయముగా లభ్యమగునట్లు చేయుటకు పిలైన ఇన్‌ష్యూరెన్స్ విధానము మా ఏజంట్ తన జ్ఞానము, సేర్పు, అనుభవము ఉపయోగించి, నీ కొరకు నియమించును.

శ్రీ సురాజ్‌మల్ నాగర్‌మల్ వారి నిపుణమైన సారథ్యముతో ఈ సొసైటీవారు శ్రద్ధావంతులు మంచి నడవడికగలవారు అయిన ఏజంట్లను గలిగి యున్నారు. కనుక ఏజంట్ యొక్క స్నేహపూర్వకమైన సలహాపై నీవు ఆధారపడవచ్చును.

ది జనరల్
అసూరెన్సు సొసైటి లిమిటెడ్

కలకత్తా ఆఫీసు: 8-9, కాలేజ్ స్క్వేయర్.

బ్రాంచీలు:

అహమ్మదాబాద్	హుబ్లి	నైరోబి (బి. ఇ. ఆఫ్రికా)
ఆగ్రా	హైదరాబాద్ (సింధు)	న్యూ ఢిల్లీ
అలహాబాద్	ఇండోర్ సిటీ	పాట్నా
బొంబాయి	కరాచి	రాజ్‌షాహి (బెంగాల్)
బళ్లారి	లాహోరు	రావల్‌పిండి
బెజవాడ	లక్నో	సికిందరాబాద్ (డక్కన్)
బెంగుళూరు	మదరాసు	సక్కూరు (సింధు)
కొళంబో (సిలోన్)	మధుర	శ్రీనగర్ (కాశ్మీర్)
డెక్కా	మొరదాబాద్	సిల్హెట్
	నాగపూర్	తిరుచునాపల్లి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G. T. Madras

డాక్టర్ పట్టాభి జన్మదినోత్సవం
బందరులో బ్రహ్మాండమైన ఏర్పాట్లు

"నా పుట్టినరోజు పండుగనాడు"
డా॥ పట్టాభిగారి భావాలు

మీ పుట్టినరోజునాడు మీ తలపులు అల్లా ఉంటాయని డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి అడగ్గా వారిల్లా చెప్పారు:—

"ఆరోజువచ్చినట్లే నేను పట్టించుకోను. రున్నపోతుమీద భోరున వర్షం కురిసినట్లా నిశ్చలంగా ఉంటుంటే, ఖద్దరుపై ఉపన్యాసం చిన్న గ్రాడ్యుయేట్ అల్లా మారకుండా ఉంటాడో అల్లా నిశ్చలంగా ఉంటాను."

అభినందన పరంపరలు
మౌలానా అజాద్

మౌలానా అజాద్ గారు ఈ సందేశం పంపారు. సుఖంగా పదికాలాలపాటు వర్ధిల్లాలని కోరుతున్నాను.

శ్రీ భూలాభాయి దేశాయ్

చిరకాలం జీవించాలని కోరుతున్నాను. జై హింద్.

శ్రీ ప్రకాశం పంతులు

"భగవంతుడు మీకు ఆయురారోగ్య సంపదల నిచ్చుగాక."

శ్రీ నాగిందాసు మాస్టర్

"చిరకాలం మన మాతృదేశసేవ చేయుదురుగాక. తాము స్వేచ్ఛా భారతవర్షాన్ని తిలకిస్తారనిగూడా నా మనోరథం."

శ్రీ సి. రాజగోపాలాచారి

"నా స్నేహితుని జన్మదినోత్సవ సందర్భాన వారు చిరంజీవు లవాలని నా శుభాకాంక్షల వెల్లడిస్తున్నాను." పుట్టినరోజు పండగ ఉత్సవాలకు నాకు ఆహ్వానం పంపిన ఆహ్వానసంఘంవారికి కృతజ్ఞుడను.

జనాబ్ గజ్నవీ

పంజాబురాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులైన జనాబ్ దావూద్ గజ్నవీ ఇల్లా సందేశ మంపారు:—

దీనజనోద్ధరణకు అంకితం చేసినవారు మరి పదికాలాలపాటు జీవించాలనికోరుతూ వారికి హృదయపూర్వకమైన నమస్కారములు అర్పిస్తున్నాను.

శ్రీ హరికృష్ణ మెహతాబ్

"గాంధీజీ 125 ఏండ్లు జీవించగోరుకున్నాడు. పట్టాభి స్నేహితులైన మేము పట్టాభి అంతకన్నాగూడా ఎక్కువకాలం ఆయురారోగ్యాలతో జీవించాలని అభిలషిస్తున్నాము. మేము ఆతనికన్నా ముందు పోయినా ఫర్వాలేదు. కాని అతను మమ్ముల వీడుటకు ఎన్నడూ మేము ఇచ్ఛగింపము.

సర్ సి. పి. రామస్వామయ్యరు

అఖండ దేశభక్తుడూ, సూక్ష్మబుద్ధి అయినా నా మిత్రుడు డాక్టరు పట్టాభి పుట్టినరోజు ఉత్సవాలు జరపబడటం నాకెంతో ఆనందంగా ఉంది. ఈ పుట్టినవాలు జయప్రదంగా జరుగుగాక.

బెజవాడలో సత్కారం

బెజవాడ, నవంబరు 26: విశాఖ జిల్లాలో కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ న్యాయపతి నారాయణమూర్తిగారి ఎన్నిక ప్రచారనిమిత్తము వెళ్లి బందరు వెళ్లుచున్న డా॥ పట్టాభి సీతారామయ్యగారికి బెజవాడ స్టేషనులో చాలమంది కాంగ్రెసువారులు ఘనమగు స్వాగతమిచ్చారు. శ్రీ మరుపిళ్లి చిట్టి, పిడికిటి రామకోటయ్య, నూకల వీరాస్వామి మున్నగువారలు స్టేషనుకు వచ్చారు. పట్టాభి జన్మదినోత్సవ సభకు, అధ్యక్షత వహించనున్న దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు గూడా డాక్టరుగారిని బెజవాడలో కలుసుకొని వారితో పాటు బందరు వెడుతున్నారు. ఆంధ్రపత్రికా సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు గూడా ఉత్సవాల్లో పాల్గొనటానికి డాక్టరు గారితోనే బందరు వెడుతున్నారు. బెజవాడ పత్రికా రచయితల సంఘం తరఫున డాక్టరుగారికి శ్రీ ఐ. ఆర్. కె. శాస్త్రి శ్రీ కపిల గోపాలరావుగారలు పుష్పమాలలు సమర్పించారు.

పుట్టిన రోజునుగూర్చి అడిగా డా॥ పట్టాభిగారు తాము ఇంతవరకూ యోగ్యమైన జీవితము గడిపినామనీ, ఆయేటి కాయేడు జ్ఞానమూ, మనస్థయిర్యమూ, సేవాభిలాష, త్యాగసంసిద్ధతా అనేవి వృద్ధిపొందింపు కుంటున్నామనీ చెప్పారు.

గాంధిమహాత్ముని బెంగాల్ పర్యటనము

నాగపూరు, నవంబరు 25: వంగదేశములో పర్యటించుటకై గాంధిమహాత్ముడు నవంబరు 30 తేదీన వార్ధానుండి బయలుదేరునని తెలియుచున్నది. గాంధిమహాత్ముడు బాగా దార్ఢ్యముగా వున్నాడని సేవాగ్రాంలో వారిని కలిసికొనిన మాట్లాడినవారు చెప్పిరి. (అ. ప్రె.)

జిల్లా కాంగ్రెస్ నాయకులచే సత్కారం
("ఆంధ్రపత్రిక" ప్రత్యేక విలేఖరి)

బందరు, నవంబరు 26: డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి 76 వ జన్మోత్సవ సందర్భమందీ నగరము నేడు జాతీయ పర్వదినముగా కనబడుచున్నది. రైలుస్టేషనుకుపోయేదార్లన్నీ రెండువేపులా ఆర్చీలు తీర్చి తోరణాలు కట్టి చక్కగా అలంకరించారు. ఈ నేత్రోత్సవమంతా పట్టాభిగారిని 'దీర్ఘాయుష్మాన్ భవ' అని దీవించినట్లున్నది. భారతజాతీయ నాయకుని జన్మోత్సవం చేస్తూ నగరమంతా సగర్వంగా ఉత్సాహోత్సాహాలతో సమృద్ధితం అవుతున్నది. బందరు పౌరులు యీ నాయకుడు తమ తోటి పౌరుడన్న సంతోషం పట్టలేకుండా అన్నారు.

విశాఖపట్నంజిల్లా యీమూలనుంచి ఆ మూలకు ఎన్నిక ప్రచారసభలతో చుట్టివేసి పట్టాభిగారు తిరిగివచ్చిన రైలు యీ ఉదయం బందరుస్టేషన్లోకి రాగానే పట్టాభికి జై అంటూ మహాజనసమూహం గొంతెత్తి జయధ్వానంచేసి సత్కరించారు. పట్టాభిగారు రైలుపెట్టెలోనుంచి దిగుతూనే మనుములూ మనమరాండ్ర నెత్తుకున్నారు. సన్మానసంఘాధ్యక్షుడు కాశీనాథుని పూర్ణమల్లి కాగ్జునుడుగారు డాక్టరుపట్టాభిగారిని పూలమాలాలంకృతులను చేశారు. ఆపైనప్రజల్లో నుంచి ఒకరొక్కరే పట్టాభిగారికి పూలమాలలు వేస్తూనే ఉన్నారు. దేశభక్త కొండా వేంకటప్పయ్యగారు సన్మానసభకు అధ్యక్షులుగా యదేచ్ఛలులో రాగా వారిని కూడా పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీయుతులు వల్లభనేని రామచంద్రహ్మం, ఉన్నవ కృష్ణయ్య, శోభనాద్రి నరసింహారావు, తంగిరాల రాఘవరావు, కొండా సచ్చిదానందరాజు, గొట్టిపాటి బ్రహ్మయ్య, గుగ్గిరాల బలరామకృష్ణయ్య ఆత్మూరి నాగేశ్వరరావు మున్నగు ప్రముఖ కాంగ్రెసు నాయకులు డాక్టరుగారికి స్వాగతం చేశారు. దేశోద్ధారకత్యాండువారి మేళముతో విద్యార్థి కాంగ్రెసు వలంటీర్లు పట్టాభికై జై అనే జయఘోష చేస్తూఉండగా పట్టాభిగారిని పెద్ద ఊరేగింపుతో స్వగృహానికి తీసుకువెళ్లారు. ఇంటివద్ద భార్య రాజేశ్వరమ్మగారును, బంధుమిత్రులు లగేపులున్నూ డాక్టరుగారికి ఎదురువచ్చి సత్కరించారు. దేశభక్తకొండా వేంకటప్పయ్యగారు డాక్టరు పట్టాభిగారి గృహంలోకిఅడుగుపెట్టగానే డాక్టర్ గారు దేశభక్తుని పాదాలకు మొక్కారు. వెంకటప్పయ్యపంతులుగారు డాక్టరుగారిని చిరాయుష్మాన్‌భవ అని దీవించారు.

పట్టాభి దంపతులను చిరకాలం దేశహితార్థము జీవించమని పంతులు గారు ఆశీర్వదించారు.

జిల్లా కాంగ్రెసు నాయక ప్రముఖులు యావన్మందీ మరుపిళ్ళచిట్టి, పోతినగణపతి పాత్రుడు, పిడికిటి రామకోటయ్య, నూకల వీరరాఘవయ్య, కె. యల్. నరసింహారావు, బి. యస్. మూర్తి, యం రంగయ్య, గోనుగుంట్ల సుబ్రహ్మణ్యం గుప్త దంపతులు మున్నగువారు సన్మానసభోత్సవం వచ్చారు.

ఆంధ్రకేసరి కార్యాలయంలో సభ

బందరు, నవంబరు 24: మచిలీపట్నం జాతీయ సేవాసమితివారు యీవాళ "ఆంధ్రకేసరి" కార్యాలయంలో డాక్టరు పట్టాభిసీతారామయ్యగారి 66 జన్మదినోత్సవమును జరిపారు. పూజయును నూలు వడికే ప్రదర్శనమును జరిగినవి. శ్రీ పి. లక్ష్మీపతిశాస్త్రి, శ్రీ శ్రీనివాసరావుగార్లు డా॥ పట్టాభి జీవితము గూర్చి ఉపన్యసించారు. శ్రీయుతు సి. రాజగోపాలాచారియార్, టి. ప్రకాశం, ఖుల్లా భాయి దేశాయి, సర్ సి. పి. రామస్వామి అయ్యర్, దావూద్ గజ్నవి ప్రభృతులు డా॥ పట్టాభిగారికి అభినందన సందేశములు అందజేశారు. (యు. ప్రె.)

ఇరాన్‌లో సోవియట్ సేనలు ఏంచేశాయో తెలపండి
సోవియట్ ప్రభుత్వానికి అమెరికా ప్రభుత్వం కబురు

వాషింగటన్, నవంబరు 25: ఇరాన్ విషయంలో అగ్రరాజ్యాలు మూడూ ఒక ఒడంబడిక చేసుకొని ఉన్నాయి కనక, ఉత్తర ఇరాన్‌లో సోవియట్ సేనలు ఏమి చేశాయో తెలుపవలసిందని అమెరికా ప్రభుత్వము సోవియట్‌రష్యా ప్రభుత్వాన్ని కోరుతూ కబురుచేసిట్లు అధికార వర్గాల ద్వార తెలియవచ్చిందని రాయిటర్ విలేఖరి వ్రాశాడు.

ఓడ్రులు - ఆంధ్రులు సామరస్యంతో ఉండాలి
బరంపురంలో డా॥ పట్టాభి ఉపన్యాసము

బరంపురం, నవంబరు 24: డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు బరంపురం టవున్ కాంగ్రెసు కమిటీవారు సమర్పించిన వినతిపత్రానికి జవాబుగా రెండు గంటలసేపు ఉపన్యసించినారు. ఆ ఉపన్యాసములోని ముఖ్యాంశములు.

"ప్రజలు సహనముతో ఉండవలసింది. ఈ రోజున జరిగినదంతా మరిచిపోవలసింది. సహనము అనేది సత్యాగ్రహికి ప్రథమ లక్షణము. సహనముతో ఉండడము కష్టసాధ్యమే. కాని ఆ లక్షణాన్ని అలవరచుకొనవలెను.

సత్యాగ్రహియైనవాడు క్రోధమును జయించవలెను. మన్నించడము అభ్యాసము చేయవలెను. సామ్రాజ్య వినాశకనినాదాలు నాకు అయిష్టము. ఆ నినాదాలు క్రోధాన్ని ద్వేషాన్ని సూచిస్తవి. ఆ పద్ధతి సత్యాగ్రహికి పనికిరాదు. బ్రిటిషు ప్రజలు మన శత్రువులు కారు. వారిమీద మనకు ద్వేషములేదు.

బ్రిటిషువారిని రక్షించిన మొదటి పోలీసువాడు మహాత్మాగాంధి. మహాత్ముడు ద్వేషాన్ని తన స్వంతశోకముగా భావించేవాడు. ఆయనకు కోపము వచ్చినప్పుడల్లా తల బద్దేవాడు.

1942 వ సంవత్సరము కాంగ్రెసువారు చేసిన తీర్మానానికి బ్రిటిషువారు కోపోద్రేకులు అయినారు. నాయకుల నందరినీ జయిల్లో ఉంచినారు. ఆ తీర్మానము లోపమంతా బ్రిటిష్‌వారు హిందూదేశాన్ని నడిపిపెట్టి పొమ్మనడమే. అంతకన్నా ఏమీలేదు.

విదేశీయ ప్రభుత్వముమీద ఎదురు తిరగడము జనుల జన్మహక్కు. అయితే దౌర్జన్యరహితపద్ధతులతో పోరాటము సాగించడము కానీ, దౌర్జన్యముచేయడము కానీ వ్యక్తులకు సంబంధించినవిషయము. సుభాషచంద్రబోసు బర్మాలో పటాలాన్ని తయారుచేసినాడు. అదంతా భారతదేశ స్వాతంత్ర్యము కోసమే చేసినాడు. ఏదేమయినప్పటికిన్నీ బోసు మహానాయకుడు.

ఇప్పుడు యీ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థికి మీ ఓటును ఇవ్వండి. ఓడ్రులున్నూ ఆంధ్రులున్నూ సాంప్రదాయకముగా నూ భాషావిషయకముగానూ ఎన్నిభేదాలు ఉన్నప్పటికిన్నీ సామరస్యముతో ఉండవలసింది."

స్వాతంత్ర్య తరుణి మిదే

లండన్, నవంబరు 23: ప్రపంచమందలి పీడిత ప్రజలు స్వతంత్రులపటకు యిపుడు సదవకాశాలు అద్భుతంగా లభిస్తున్న వని డాక్టరు విలియం డుబ్లిస్ పరాధీనప్రజా సభ వారు ఏర్పరచిన విందులో ఉపన్యసిస్తూ చెప్పారు. డుబ్లిస్ సుప్రసిద్ధ అమెరికన్ నీగ్రో నాయకుడు. శత్రువులతో పోరాడుతూ వారి జాతి, వర్ణ, ఆధిక్యపు న్యసనాన్ని మనం అలవరచుకోరాదని హెచ్చరించాడు. పరాధీనప్రజల ఐక్యతను ఉద్ఘాటిస్తూ ఎ కాల్ టు సింగ్ డుబ్లిస్‌ను ప్రశంసించి నెహ్రూ చెప్పినట్లు స్వాతంత్ర్యం అఖండమన్నాడు. పరాధీన ప్రజాసీమకు ఇంగ్లీషుభాష సాధనంగా ఉండి కనుక పదమర దీవు లన్నీ కూటంగా ఏర్పడి ఆఫ్రికన్ భాషా సంస్కారాలను పెంపొందించుకోవాలని మరొకరు చెప్పారు.

బెంగాల్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు
రజతోత్సవము

ఈ సంస్థ రజతోత్సవము కలకత్తావద్ద పనిహట్టిలో కంపెనీ హెడ్డాఫీసునందు ఈనెల 14, 15, 16 తేదీలు, 14 వ తేదీన బొంబాయి బ్రాంచినందును, నాగపూరు ఫ్యాక్టరీయందును జరిగినది. బెంగాల్ వాటర్ ప్రూఫు వర్క్సు ఇండియాలో ఇట్టి సంస్థలలో ప్రథమమైనది. 1920 వ సం.న కొద్దియెత్తున స్థాపింపబడి సత్వరాభివృద్ధి పొందినది. ఈసంస్థ స్థాపకుడు పూర్వము ఇండియాకు వాటర్ ప్రూఫుదుస్తులు విశేషముగా ఇంగ్లండునుంచి వచ్చుచుండెడివి. ఈ సంస్థ ఆరంభించినది మొదలు మానేజింగ్ డైరెక్టరు యస్. యం. బోసుగారిచే కనిపెట్టబడిన ఒక ప్రత్యేకపద్ధతి వలన, వాటర్ ప్రూఫు దుస్తులు, కాన్వాసు, పాలిస్సు నాణ్యమైనవిగను, చౌకగను సప్లయి చేయగలిగెను. 1940 న ఈ సంస్థ లిమిటెడ్ కంపెనీ చేయబడినది. ఈ సంస్థ నేడు రబ్బరు నుపయోగించి చేయు "మడ్ బాక్" వాటర్ ప్రూఫులు, వాటర్ ప్రూఫు కాన్వాసు, పాలీసులు, ఇంకను ఆసుపత్రులలో ఉపయోగించు రబ్బరుగుడ్డ, వేడినీటిసంచులు, మంచుగడ్డ సంచులు, గాలిపరుపులు, దిండ్లు, గ్లౌరింగులు, మెత్తలు మొదలగునవి తయారు చేయుచున్నది.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 26

వేడువెనగ: (531 పౌం. బా. 1-కి ఎక్సు ఫైన్ గ్రేడు) క్రొత్తరకం మొదటివన్ రకపు ఆదివారం 74 0 0 74 8 0 వేడువెనగనూనె (ఇంగ్లీషు కాండ 500 పౌను గంటి) 1-కి తెల్లరకం పాతదేడు ఎక్సుపెల్లర్ (పేల్చుటాక్సుతో) రు 179 0-0 పెంకాయనూనె 38 పౌనుగంటలకు 1-కి కొబ్బరి కాయలు (పిలోవరకం 1100-కి 130-0-0 150-0-0, రెండోరకం కొబ్బరేరి 95-0-0; 105-0-0; ఆముదము (ఇండియన్ రిఫైండు) ఎక్సుపెల్లర్ పరా ఇంగ్లీషు కాండ 500 పౌనుగంటలకి 195-0-0 తెల్కెర: కాక్సు రు 50-14 10. 51-9 4.

బంగారు: పెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరకు 1-కి (ఫైనరరర) 57 13-0 పెట్టంగారు తులం 83-4 0. పీచుపెండి తులము 100-కి (రెడ) 134 8 0 తులం పెండి 1-కి 1 6 0



నేడు నీ పంట్లకు మెక్కీ వాడితివా?

ఔను, నేనెప్పుడూ తప్పను

కెమిస్టులందరివద్దను, స్టోరులలోను దొరకును.

V (SCABIES) సబ్బు

పద్దురులు, గజ్జి, తామర, తడితగిలి కీర్ణ చర్మవ్యాధులకు శ్రేష్ఠమైనది. Victory Chemical& Pharmaceutical Works, Ltd, Chalakudi.

జగత్ప్రసిద్ధిగాంచిన సెక్సు స్పెషలిస్టు



మీరు అలసటలుగాను, బలహీనముగాను వున్నట్లయితే నేటితో చేరుకొనిన సెక్సు స్పెషలిస్టు డాక్టరు నారూగారితో స్వయముగా సంప్రదించుడు. వారు మిమ్మును బాగా పరీక్షచేసి, మీరు నిరసించిన దానికి సరియైన చికిత్స సలహా యిస్తారు. మీ బలహీనతకు కారణమును తెలిపి, మీకు తృప్తి కలుగునట్లుగా చికిత్స చేస్తారు. ప్రత్యేకముగా రక్తము, గర్భకోశసంబంధమైన వ్యాధులకు, ఆకాల వృద్ధాప్యమునకు చికిత్సచేసి తిరిగి పునర్‌యౌవనమును చేకూర్చెదరు. డాక్టరు నారూ, నారు హాస్పిటల్ 24 బ్రాడ్వే, మదరాసు, మరియు నారూ హాస్పిటల్, 233 అప్పెర్యూ రోడ్డు, (నేటి మార్కెట్ సైడ్) లెంగుళారు నేటి. సంప్రదించు వేళలు: ఉ॥ 8 మొదలు 12 గం॥లు సా॥ 4 మొదలు 8 గం॥ లవరకు. ఆదివారాలు, శెలవురోజులలో గూడ తెరచియుండబడును. జవాబులకు పోస్టేజి పంపుడు. మరా:—స్త్రీల జబ్బు లన్నియు నూటికి నూరుపాళ్లు గ్యారంటీతో బాగుచేయబడును. అంతేయు రహస్యముగా వుంచబడును.

మదనకామేశ్వర లేహ్యం

ఇది రక్తవృద్ధినిచేయు విలువ గల వస్తువులతో తయారు చేయబడినది. మేహములు, నిస్కాంతి, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము మొదలగు వాటిని ఖండించి, మంచిబలమును వీర్యపుష్టత్వమును కలిగించుటలో అద్భుతమైనది. అనేక సర్టిఫికేట్లు గలవు. 2 డబ్బీలు చాలును.
20 తులముల డబ్బి రు 2/- పోస్టేజి ప్రత్యేకము.

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

కుష్ఠు, బొల్లి

ఎగ్జిమా, మేహవర్రలు, పెగ, నరాల వ్యాధులకు, గ్యారంటీ చికిత్స: క్యాలబ్రాగు తయితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు. ఏ. రెడ్డిఅండ్ కో. (రిజిస్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా

ప్రకటన

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, 1945-వ సంవత్సరము అక్టోబరులో నెల్లు పర్మిటులను కలిగియున్న చేనేతవస్త్రముల యెగుమతిదారు లందరున్ను, 1945-వ సంవత్సరము అక్టోబరులో హస్తవస్త్రముగా యెగుమతిచేసిన బట్టలయొక్క రిటరనులు 7-11-1945 తేదీలోపల పంపవలసినదిగా కోరబడియున్నారు. చాలమంది యెగుమతిదారులు తమ రిటరనులను యింకను పంపవలసి యున్నది. ఈ రాష్ట్రమునకు మిల్లు బట్టల కోటా నిర్ణయించుటకు, ప్రతి నెలలో హస్తవస్త్రముగా యెగుమతిచేసిన బట్టల విషయమైన భోగట్టా తెలిసికొనుట అవసరమై యున్నది. కావున, దినపత్రికలలో అక్టోబరుతాలూకు స్టేటుమెంటును, నవంబరులోగా పంపవలయునని యెగుమతిదారు లందరికి యిదుమూలమున తెలియపరచబడియున్నది. నెలలో బట్టలు యెగుమతిచేసిన ప్రతి రాష్ట్రముయొక్కయు, సంస్థానముయొక్కయు సెప్టెంబరు స్టేటుమెంటు పంపవలెను. రిటరనులు పంపని యెగుమతిదారుల నెలవరి కోటాలు స్వాధీనపరచుకొనబడును.

అనుబంధము

.....నెలలో చేనేత వస్త్రముల యెగుమతుల స్టేటుమెంటు.

ఎగుమతిదారుని పేరు, అడ్రెసు .....

కోటా నెంబరు.....

రవాణాచేసిన రాష్ట్రము లేదా సంస్థానము.....

పర్మిటు నెం.	జారీచేసిన తేది.	అనుమతించిన మొత్తము (గజములలో) 36 నెంబర్ల లోపు.	36 నెంబర్ల మొదలు 47 నెంబర్ల వరకు.	48 నెంబర్లు అంతకు పైగా
1	2	3	4	5

ఆ నెలలో రవాణాకు రైల్వేవారి చే అంగీకరింపబడిన మొత్తము (గజములలో)			ఆ నెలలో రవాణాకు షిప్పింగ్ ఏజంట్లచే అంగీకరింపబడిన మొత్తము (గజములలో)		
36 నెంబర్ల లోపు	36 మొదలు 47 నెంబర్ల వరకు	48 నుండి అంతకు పైన నెంబర్లు	36 నెంబర్ల లోపు	36 నుండి 47 నెంబర్ల వరకు	48 నుండి అంతకు పైన నెంబర్లు
6	7	8	9	10	11

6 మొదలు 11 కాలములవరకు నమోదు చేయనటువంటివన్నీ ఫార్వార్డు యేజంట్లకు రవాణాచేసినట్టివన్నీ మొత్తము (గజములలో)			ఆ నెలలో అక్టోబరులోజున యెగుమతి దారుపద్ది యింకను నిలవ వున్న మొత్తము (గజములలో)			
36 నెంబర్ల లోపు	36 నుండి 47 నెంబర్ల వరకు	48 నుండి అంతకు పైన నెంబర్లు	36 నెంబర్ల లోపు	36 నుండి 47 నెంబర్ల వరకు	48 నుండి అంతకు పైన నెంబర్లు	మొత్తము
12	13	14	15	16	17	18

ప్రొవిన్షియల్ టెక్స్‌టయిల్ కమీషనరు, మదరాసు.